జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 04 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 360 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై,మార్చి3(ప్రజాజ్యోతి): లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు.

మిగతా1 2లో..

రంగనాయక్‌సాగర్‌ను పరిశీలించిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో అధికారులు కదిలారు. నిన్న సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్‌ను రంగనాయక సాగర్ నుంచి నీళు ఇప్పించాలని తంగళ్లపల్లి మండలంలోని జిల్లెళ్ల, నేరెళ్ల, చిన్న లింగాపూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్

మిగతా 2లో..

కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి
- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సిఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

కృష్ణాజలాలు సహా గోదావరి ప్రాజెక్టులపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఢిల్లీలో చర్చలు జరిపారు. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఆర్ పాటిల్‌తో రేవంత్‌రెడ్డి సమావేశం కాగా పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు భేటీ తర్వాత వెల్లడించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కేంద్ర మంత్రికి వివరించినట్లు చెప్పిన ఉత్తమ్, ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీళ్లు తీసుకుంటోందని ఫిర్యాదు చేసామన్నారు. కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని ఏపీ నీటి తరలింపును ఆపాలని కోరామన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ఏపీ తీసుకునే 10 వేల క్యూసెక్కులను 5 వేల క్యూసెక్కులకు తగ్గించేందుకు హామీ ఇచ్చారని వివరించారు. ముచ్చుమర్రి నుంచి కూడా తరలించకుండా ఆపుతామని చెప్పారన్న ఉత్తమ్ గోదావరిపై ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు విషయాన్ని కూడా కేంద్ర మంత్రికి వివరించామన్నారు.

న్యూఢిల్లీ,మార్చి3(ప్రజాజ్యోతి): కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా

మిగతా 2లో..

ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం

- రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు
- చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు
- సింగరేణి - ఆర్.వీ.యూ.ఎన్.ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు
- 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ భేటీ

రామకృష్ణాపూర్, మార్చి 3(ప్రజాజ్యోతి): 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్ కు నిలయంగా రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి

మిగతా 12లో..

100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే

- తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం
- ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సులపై స్పష్టత
- రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ

హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్

మిగతా 2లో..

అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

- ఆనోరా మూవీకి అవార్డులు పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక

లాస్‌ఎంజిల్స్,మార్చి3(ప్రజాజ్యోతి): యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన

మిగతా 12లో..

ప్రమాదంలో ప్రపంచ ప్రజాస్వామ్యం

- ఆసియా దేశాల్లో బలహీనంగా ప్రజాస్వామ్యం
- అట్టడుగు స్థానంలో ఆఫ్ఘనిస్తాన్
- ఇండెక్స్‌లో కేవలం 0.25 పాయింట్ల మాత్రమే
- మొదటి ర్యాంకులో కొనసాగుతున్న నార్వే
- ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి3(ప్రజాజ్యోతి): ప్రపంచంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. "ది ఎకనమిస్ట్" కు చెందిన ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతియేటా ఈ సంస్థ ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో వివిధ విధానాలను అనుసరించి ఆయా దేశాల్లో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కొలిచి ర్యాంకులు ప్రకటిస్తోంది. 2006 నుంచి కొనసాగిస్తున్న ర్యాంకులు ప్రకటిస్తున్న ఈ సంస్థ గత ఏడాది 167 దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కొలిచి "డెమోక్రసీ ఇండెక్స్ 2024" జాబితా రూపొందించింది. సున్నా నుంచి 10 వరకు స్కోర్ పెట్టి అత్యధిక స్కోర్ సాధించిన దేశాలకు ఉత్తమ ప్రజాస్వామ్యం కల్గిన దేశాలుగా టాప్ ర్యాంక్ ఇచ్చింది. గత 16 ఏళ్లుగా మొదటి ర్యాంకులో

మిగతా 2లో..

కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): ఏపీ, తెలంగాణలో హోరాహోరీగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నల్లగొండలో వరంగల్- ఖమ్మం- నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు జరగనుంది. కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్- నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం కరీంనగర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని

మిగతా 12లో..

అయోధ్యపై ఉగ్రకుట్ర..

భగ్నంచేసిన పోలీసులు

న్యూఢిల్లీ,మార్చి3(ప్రజాజ్యోతి): అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఏటీఎస్

మిగతా 12లో..

హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల మధ్య ఎలివేటెడ్ కారిడార్

- కొత్తగా అందుబాటులోకి రానున్న ఎలివేటెడ్ కారిడార్
- కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా

మిగతా 2లో..

ఇంటర్ పరీక్షలకు గ్రేస్‌టైమ్

- ఇంటర్ బోర్డ్ కీలక ప్రకటన
- ఈనెల 5నుంచి పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సుమారు పది లక్షల మంది విద్యార్థులు రాయనున్న ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది.

మిగతా 12లో..

సంపాదకీయం

ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట్పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నుకుంటారు.

ప్రమాదంలో ప్రపంచ ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్న నార్వే ఈసారి కూడా 9.81 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానంలో న్యూజీలాండ్, స్వీడన్ దేశాలు నిలిచాయి. అలాగే ఇండెక్స్‌లో తక్కువ స్కోర్ చేసిన దేశాలను చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా పేర్కొంది. ఆ జాబితాలో భారత పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ ఉన్నాయి. ఈ దేశాల్లో ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని కూడా ఈ నివేదిక పేర్కొంది. భారత్ పొరుగున ఉన్న మూడు దేశాలతో పాటు ఈ నివేదిక ప్రకారం మయన్మార్ (166), ఉత్తర కొరియా (165), చైనా (145), లావోస్ (160), వియత్నాం (133) వంటి ఇతర ఆసియా దేశాలు కూడా చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా ఇండెక్స్ ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించాయి. ఇండెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 0.25 పాయింట్లను మాత్రమే సాధించి అట్టడుగు స్థానంలో నిలిచింది. అంటే 167 దేశాల జాబితాలో ఆ దేశం సాధించిన ర్యాంక్ 167. తాలిబాన్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు దాదాపుగా కుప్పకూలినందున 2021 నుండి ఆఫ్ఘనిస్తాన్ అత్యల్ప స్థానంలో కొనసాగుతూ వస్తోంది. పౌర హక్కుల అణచివేత, మహిళల విద్య, పని ప్రదేశాల్లో మహిళల భాగస్వామ్యంపై ఆంక్షలు, మీడియా స్వేచ్ఛ లేకపోవడం వంటి అంశాలు ఈ దేశాన్ని అత్యల్ప స్థానంలో నిలబెట్టాయి. డెమెక్రసీ ఇండెక్స్ ర్యాంకులను విడుదల చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి పాకిస్తాన్ ర్యాంక్‌ను గమనిస్తే.. 6 స్థానాలు దిగజారింది. ప్రపంచంలోని మొత్తం 167 దేశాల్లో ఆ దేశం 124వ ర్యాంకు సాధించింది. ప్రజాస్వామ్యం విషయంలో అధ్వాన్నమైన పనితీరు ప్రదర్శిస్తున్న టాప్ 10 దేశాల్లో పాకిస్తాన్ ఒకటిగా చేరింది. అంటే ఆ దేశంలో ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని అర్థం. రాజకీయ అస్థిరత, ఎన్నికల ప్రక్రియలో మోసాలు, పాలనలో సైనిక జోక్యం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలపై అణిచివేత, పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పారదర్శకత లేకపోవడం వల్ల ఆ దేశ పరిస్థితి నిరంతరం క్షీణిస్తోంది. జూలై 2024లో దేశంలో ప్రారంభమైన రాజకీయ అస్థిరత అంతమయ్యే సంకేతాలను చూపించకపోవడంతో బంగ్లాదేశ్ 100వ స్థానంలో ఉంది. ప్రధాన మంత్రి షేక్ హసీనా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చిన తర్వాత, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. పరిస్థితిలో సానుకూల మార్పులేవీ లేకపోగా ప్రజాస్వామ్య విలువలు మరింత దిగజారాయి. హిందువులపై జరిగిన దాడులు, హింస, ప్రపంచ స్థాయిలో బంగ్లాదేశ్ ప్రతిష్టను దెబ్బతీశాయి. చివరికి ప్రజాస్వామ్య సూచిక 2024 నివేదికలో ఆ దేశ ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2023తో పోలిస్తే బంగ్లాదేశ్ 25 పాయింట్లు దిగజారినట్టు తాజా ర్యాంకింగ్ స్పష్టం చేస్తోంది.ఆసియా దేశాల్లో భారత్ మెరుగైన స్థానంలోనే ఉన్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా తయారు చేసిన జాబితాలో 41వ స్థానంలో నిలించింది. మెరుగైన ర్యాంకింగ్‌తో పాటు ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకుంటూ ముందుకెళ్లే దేశాలను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాకాకుండా ప్రజాస్వామ్య విలువల్లో తేడా వచ్చి ర్యాంకు తగ్గితే.. లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. ప్రస్తుతం భారతదేశం లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో ఉంది. ఈ నివేదిక భారతదేశంలో ప్రజాస్వామ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫ్రాన్స్‌ను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల జాబితా నుంచి లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల కేటగిరీకి తగ్గించగా, 28వ ర్యాంకు పొందిన అమెరికా కంటే 26 పాయింట్లతో కాస్త మెరుగ్గా ఉంది. ఆసియాలో దక్షిణ కొరియా కూడా సంపూర్ణ ప్రజాస్వామ్య కేటగిరీ నుంచి వైదొలిగి సూచికలో 32వ ర్యాంకును పొందింది. యూరోపియన్ సెంటర్ ఫర్ పాపులిజం స్టడీస్ (%జఙఙూ%) ప్రకారం, ఎన్నికలు న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా జరిగుతూ, ప్రాథమిక పౌర హక్కులను గౌరవిస్తున్నప్పటికీ.. మీడియా స్వేచ్ఛ లేకపోవడం, రాజకీయ ప్రత్యర్థులను, విమర్శకులను స్వల్పంగా అణచివేయడం వంటి పరిస్థితులు ఉంటే ఆ దేశాలను లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాగే ఈ దేశాల్లో రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందకపోవడం, రాజకీయాల్లో తక్కువ భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం, పాలన పనితీరులో సమస్యలు కలిగి ఉండడం వంటివి ప్రజాస్వామ్యం గణనీయమైన లోపాలుగా నివేదిక చెబుతోంది. గత కొన్నేళ్లుగా యుద్ధం చేస్తున్న దేశాల్లో ప్రజాస్వామ్య సూచిక క్షీణించింది. రష్యా %-% ఉక్రెయిన్ మధ్య 2022 నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రష్యా డెమోక్రసీ ఇండెక్స్‌లో 150వ స్థానంలో నిలవగా, ఉక్రెయిన్ 92వ స్థానంలో నిలిచింది. రష్యాను నియంతృత్వ దేశంగా పేర్కొనగా.. ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది. ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా.. అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.

కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

మొదటిపేజీ తరువాయి..

జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రంగనాయక్‌సాగర్‌ను పరిశీలించిన అధికారులు

మొదటిపేజీ తరువాయి..

ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లు అందివ్వాలని సూచించారు. దీంతో సోమవారం జక్కాపూర్‌లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండలంలో రైతులుతో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి నీటి సరఫరా చేస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెళ్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు, పెండింగ్‌లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనాయక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు తంగళ్లపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, రైతులు ఉన్నారు.

100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే

మొదటిపేజీ తరువాయి..

యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల

రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల మధ్య ఎలివేటెడ్ కారిడార్

మొదటిపేజీ తరువాయి..

వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి.

ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడ

నూతన సీఐ నందీశ్వర్ రెడ్డికి సన్మానం

• సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

యాచారం, మార్చి 03 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ నాయకులు సిఐని సన్మానించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ నందీశ్వర్ రెడ్డిని సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కల్లూరి శివ, బిఆర్ ఎస్వై నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖాజు మొహమ్మద్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రత లకు కృషి చేయడంతో పాటు గంజాయి, డ్రగ్స్ ఇతర అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడే వారి పట్ల పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేలా కఠి నంగా వ్యవహరించాలని వారంతా సిఐని కోరారు. నేరాల నియంత్రణ కోసం, నేర రహిత సమాజం కోసం పోలీసు శాఖ నిర్విరామంగా కృషి చేస్తుందని ఇందుకై ప్రజలు, నాయకులు పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు.

దేవాలయంలో పూజ కార్యక్రమాలు

మందమర్రి, మార్చి 03 ప్రజాజ్యోతి : మందమర్రి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయంలో నవాహ్నిక దేవాలయ విగ్రహ ప్రతిష్ట, పూజ కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ అర్చకులు మంతెన సతీష్ స్వామి ప్రకటన ద్వారా తెలిపారు.మందమర్రి జాతీయ రహదారి బురెదగూడెం సమీపంలోని శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయంలో తొమ్మిది రోజుల పాటు పూజ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి అని అన్నారు. గురువారం నాడు యంత్ర విగ్రహ ప్రతిష్టాపన, నవాహ్నిక విగ్రహ ప్రతిష్ట, హోమం వంటి పూజ కార్యక్రమాలు జరగనున్నట్లు భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నట్లు అందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కుల గణన సర్వే వైఫల్యానికి ప్రభుత్వానిదే బాధ్యత : తెల్ల హరికృష్ణ

కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) : రాష్ట్రం లో చేపట్టిన కుల గణన సర్వే వైఫల్యానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యతని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. గతంలో పాల్గొనని 3.56 లక్షల కుటుంబాల కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నిర్వహించిన బీసీ కుల గణన సర్వేలో ఎంత మంది పాల్గొన్నారో వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సోమవారం కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని వారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కొట్టే వేణు, రాహుల్ తేజ, తెల్ల చంద్రశేఖర్, దండే శ్రీకాంత్, కొట్టే మహేష్, వీరు, నర్సింగ్, శ్రీనివాస్ తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఈ విధంగా చర్చించుకున్నారు. కుల గణన సర్వేపై విస్తృత ప్రచారం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు సర్వే దరఖాస్తు ఫారాలు హోటల్ లో పేపర్ ప్లేట్లుగా, ప్రభుత్వ కార్యాలయంలో చిత్తు కాగితాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్యవైశ్య సంఘ నూతన కార్యాలయంలో ప్రారంభించిన పిఎస్ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి,మార్చ్ 03 (ప్రజాజ్యోతి): శేరిలింగం పల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధి లోని అయ్యప్ప సొసైటీలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయ కులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ గారి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చిన్న చిన్న సమావేశాలు పేట్టుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని, సంఘము సమావేశాలు,కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యలయం ను నిర్మించుకోవడం అభినందనియం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తానని, మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్, కొక్కల్ల బాల్ రాజు గుప్తా,జనరల్ సెక్రటరీ కొండూరు మురళి గుప్తా,కోశాధికారి,దొడ్ల సుధాకర్ గుప్తా ,మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు,లింగం గుప్తా,శ్రీనివాస్ గుప్తా, బద్దం భాస్కర్ గుప్తా,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

• బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) : ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అని విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బీజేవైఎం నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసి హాల్ టికెట్లు ఇవ్వాలని కోరి విద్యార్థులకు హాల్ టికెట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందిగా యజమాన్యాలను కోరుతున్నాము అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో ఆడుకోకుండా పరీక్షలు సజావుగా వ్రాసే విధంగా ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని అన్నారు. లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నాం అన్నారు. ఏ ఒక్క విద్యార్తికి హాల్ టికెట్ ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బంది పెడితే 80080 00724 నెంబర్ ను సంప్రదించండి అన్నారు. అలాగే ఇంటర్ పరీక్షలు రాస్తే ప్రతి విద్యార్థికి ఆల్ ద బెస్ట్ చెప్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్లు సాయి, రామకృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, సురేష్,హరిప్రసాద్,హుస్సేన్,చందు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిసి కార్మికులను వేధిస్తున్న డిఎంను సస్పెండ్ చేయాలి

• కార్మికులపై పని భారం తగ్గించాలి • కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కార్మికుల మొర

బెల్లంపల్లి, మార్చి 03(ప్రజాజ్యోతి) : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపోలో పని చేస్తున్న కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న డిపో మేనే జర్ విశ్వనాథ్‌ను సస్పెండ్ చేయాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, ఆర్‌టిసి కార్మిక సంఘం నాయకులు కె.ఎస్.రావు డిమాండు చేశారు. ఈ రోజు ఆర్‌టిసి కార్మికులతో కలిసి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆసిఫాబాద్ డిపోలో పని చేస్తున్న కార్మికులపై భారం పెంచి వేధింపులకు గురి చేస్తున్నారని ధ్వజమె త్తారు. ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ వెళ్ళే సర్వీసులను నడిపితే మూడు రోజుల పని దినాలుగా ఉన్న దానిని రెండు రోజులకు కుదించే కుట్ర చేస్తున్నారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పెరుతో పని చేయని మిశన్ ద్వారా టెస్ట్ చేసి కార్మికులపై తప్పుడు నివేదికలు ఇచ్చి సస్పెండ్ చేయడం, సర్వీస్ నుండి రిమూవల్ చేయడం చేస్తున్నారని విమర్శించారు. రెండు సంవత్సరాల్లో 216 మంది కార్మికులను సస్పెండ్, రిమూవల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్, ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ వేధింపులు ఆపాలని, ఆర్ ఎం ను ట్రాన్స్ఫర్ చేయాలని, డి ఎం విశ్వనాథ్ ను సస్పెండ్ చేయాలని విన్నవించగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని, ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని ఏమాజి తెలిపారు. కేంద్ర మంత్రినీకలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, ఆర్‌టిసి కార్మికులు పాల్గొన్నారు.

పైప్ లైన్ లీకేజీతో తాగునీరు కలుషితం

• అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్న కాలనీవాసులు
• పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు • చర్యలు తీసుకోవాలంటూ వేడుకోలు

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 3 : బజారత్నూర్ మండల కేంద్రంలో జవహర్ నగర్ కాలనీలో పైప్ లైన్ లీకేజీ తో తాగునీరు కలుషితం అవుతున్న పట్టించుకునే నాధుడు లేరంటూ కాలనీవాసులు వాపోతున్నారు కాలనీలో రెండు నెలల నుండి మంచి నీటి పైప్ లైన్ మూడు నాలుగు చోట్ల లీకేజ్ కావడంతో నీరంతా కలుషితమై ఇంటి వద్ద కుళాయిలకు కంపునీరు వస్తున్న ఈ విషయంపై స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన న్యూస్ పేపర్లో ప్రచురించిన కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, పంచాయితీ కార్యదర్శికి, మంచినీరు వచ్చే పైప్లైన్‌లో కలుషిత నీరు దాదాపుగా రెండు నెలలుగా కొళాయిలలో నీరు అధ్వానంగా వస్తున్నాయని కాలనీవాసులు వ్యక్తం చేశారు, ఈ యొక్క నీరు తాగితే రోగాలు వస్తే తమను ఎవరు కాపాడుతారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజ్ ఉన్నచోట మరమ్మత్తు పనులు చేసి డ్రైనేజీ నీరు మంచినీటి పైప్ లైన్ లో కలవకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మా కాలనీలో కుళాయిల ద్వారా వస్తున్న కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలి, తాగునీరు ఇలా రావడం వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని భయపడుతున్నారు, రెండు నెలలుగా కలుషిత నీటితో ఇబ్బందులు పడుతున్నాం అని కాలనీవాసులు వ్యక్తం చేశారు

సిఐటియులో చేరిన సెంట్రింగ్ కార్మికులు కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల అమలు కోసం పోరాడేది సిఐటియు సంఘమే

కీలు కానీ లక్ష్మణ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి : కుత్బుల్లాపూర్ మండలం వివిధ బస్తీలలోని సెంట్రింగ్ కార్మికులు సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూలో చేరిక ఈ కార్యక్రమంలో కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు సిఐటియు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో సంఘంలో చేరడం జరిగిందని సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారుల నుంచి గాని బిల్డర్స్ నుంచి గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సిఐటియు సంఘం వాళ్లకు అండగా ఉంటుందని వాళ్ళ సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం అవుతామని, ఇప్పటికే, భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల విషయంలో పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మికులకు పేరుకే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో నే అధికారులు చేతులు దులిపేసుకున్నారని భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు గుర్తింపు కార్డులు ఉన్న ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు మొత్తం కూడా దళారులమయమైందని నిరక్షరాస్యులైన భవన నిర్మాణ కార్మికులను దళారులు, సంక్షేమ బోర్డు అధికారులు దోపిడీ చేస్తున్నారని వందల కోట్ల రూపాయలు కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మొండి చేయి చూపిస్తున్నారని పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు సంవత్సరాలు గడిచిన పరిహారం అందడం లేదని ఏదైనా ఒకరిద్దరికి వచ్చిన డబ్బుల్లో నుంచి దళారులకే సగం పోతున్నాయని మరణించిన కార్మికుడి కుటుంబానికి సగం డబ్బులు వస్తున్నాయని వెంటనే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాంత్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

9న జర్నలిస్టుల కుటుంబాలకు రాందేవ్ అస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

• 5 లోపు పేర్లు నమోదు చేసుకోవాలి • టియుడబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) : జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం రాందేవ్ రావు ఆస్పత్రి ఆధ్వర్యంలో చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9 న కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అస్పత్రి ప్రాంగణం లో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో వార్త సేకరణల కోసం ఎన్నో ఒత్తిడి లకు గురవుతూ జర్నలిస్టులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడమే కాకుండా సంబంధిత డాక్టర్లతో పర్యవేక్షణ చేయించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. వైద్య పరీక్షలలో గుండె, కిడ్నీ, లివర్ లకు సంబంధం ఉన్న అన్ని రకాల రక్త పరీక్షలు, ఎముకల కు సంబందించిన పరీక్షలు, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్, మహిళలకు అన్ని రకాల గైనిక్ పరీక్షలు, కండ్లు, దంతాల పరీక్షలతో కలిపి సుమారు రూ.30 వేల ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వైద్య పరీక్షలు చేసుకోదలచినవారు మార్చి 5వ తేదీ లోపు తమ పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, పత్రిక పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన మనవి చేశారు. మర్చి 9 న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి వైద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు కీలకం

◆ బాలానగర్‌లో సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుతున్నాయి ◆ బాలానగర్ ఏసీపీ హనుమంత రావు

బాలానగర్, మార్చి 03 (ప్రజా జ్యోతి) : శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంత రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలినిలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో కలిసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత రావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏసీపీ హనుమంత రావు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపర చుకోవాలని సూచించారు. సీసీటీవిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం ఏంతో అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం" అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోను), సందీప్, రవి కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఎంపీ గోడం నగేష్

జాతర్ల గ్రామంలో బ్రహ్మాండ నాయకుడు శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 3 : బజారుహత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామము శ్రీ వెంకటేశ్వరా ఆలయంలో శ్రీదేవి భూదేవి సామెత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవం. కార్యక్రమంలో గోడం. నగేష్ ఎంపీ తన కుటుంబ సభ్యులతో వేద పండితులతో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వైభావంగ జరుపుకున్నారు. ప్రతియేట శివరాత్రి తదాసంతరం ఎంపీ జి నగేష్ తన సొంత గ్రామము జాతర్లలొ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణం మహోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, వేద పండితుల తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి పరామర్శ

లక్ష్మణ చాంద, మార్చి 3 (ప్రజా జ్యోతి) : లక్ష్మణ చాంద మండలంలోని ముని పెల్లి గ్రామానికి చెందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలి గంగాధర్ మామ సంగెం బద్దన్న ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయ కులు నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ సోమవారం రోజున వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సిరాజుద్దీన్, సమ్మెట రవి, శేఖర్ ఉన్నారు.

మాజీ కౌన్సిలర్ దంపతులను సన్మానించిన వార్డ్ ప్రజలు

బెల్లంపల్లి, మార్చి 03(ప్రజాజ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలోని 16వ వార్డు 24 డిప్ ఏరియాలోని బాలగణపతి మండపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బస్తీ వాసులు, మాజీ కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాస్ కౌన్సిలర్ కాలపరి మితి ఐపోయినందున వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరి శంకర్ సబ్బని రాజనర్సు పొడిసెట్టి ప్రభాకర్ కట్కూరి రాజేందర్ కట్కూరి శంకర్ పోసర్తి మల్లికార్జున్ గోనెల మధుసూదన్ ఆరుముళ్ళ కృష్ణ ఎలిగేటి లక్ష్మీనారాయణ శ్రీలత ,మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

అటవీ శాఖ కార్యాలయంలో 4, 5వ తేదీలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం...

బెజ్జూర్ 03(ప్రజా జ్యోతి): మండలకేంద్రంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు ఇట్టి శిబిరంలో జనరల్ మెడిసిన్, కీళ్ల వైద్యా న్నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు రాబోతున్నారు. ఉచిత చికిత్స తో పాటు ఉచితంగా రక్త పరీక్షలు మరియు మందులు కూడా అందించడం జరుగుతుంది. మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని తీసుకువచ్చే విధంగా గ్రామ యువత అలాగే గ్రామంలోని పెద్దలు అటవీ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. ఎఫ్ఆర్ఓ ముసవీర్ తెలిపారు.

శేరిలింగంపల్లి ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి జోన్స్థాయిలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్ లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా, పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 3,శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

ప్రజావాణిలో సమస్యలకు సత్వర పరిష్కారం

• చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ

చేవెళ్ల మార్చి 03(ప్రజా జ్యోతి) : ప్రజావాణిలో సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4 ప్రజ సమస్యల వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అందిన వినతులను ఆయా శాఖ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయ ఇంచార్జ్ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

సంపత్ కుమార్‌కి ఎమ్మెల్సీ ఇవ్వాలి

– ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

గద్వాల (ప్రజా జ్యోతి) మర్చి 03: వెంకటేష్ మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గత కొన్ని సంత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి సేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమం పాల్గొంటూ కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూ ప్రతిపక్షంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఎదుర్కొని పార్టీని విడకుండా పార్టీ కోసం పనిచేసిన సంపత్ కుమార్ కి ఎమ్మెల్యేల కోటాలో శాసనమండలి కి పంపాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో సామాజిక న్యాయం ఉంటుంది అని మాదిగ సామాజిక వర్గం నుండి ఏఐసీసీ కార్యదర్శి గా ఉంటున్న సంపత్ కుమార్ కి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలి అని జిల్లాకు వెన్నుదన్నుగా ఉంటూ గద్వాల్,అలంపూర్ నియోజకవర్గంలను అభివృద్ధిలో సంపత్ కుమార్ భాగస్వామ్యం సమ న్యాయంగా ఉంటుంది అని కష్ట కాలంలో అలంపూర్ తో పాటు గద్వాల్ కి కూడా నాయకుడు లేని సమయంలో కార్యకర్తలకు, నాయకులకు భరోసాగా నిలిచాడు అని నిజమైన కాంగ్రెస్ నాయకుడు సంపత్ కుమార్ అని అన్నారు ఇలాంటి నాయకుడుకు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ యోనా, దేవరపోగు నరసింహ, రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

– క్లాస్ మెట్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్

నాగర్ కర్నూల్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి) పదవ తరగతి పరీక్షలు రాసె విద్యార్థులు ఆత్మా విశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గగ్గలపల్లి గ్రామంలో మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీలకు పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్లీనమైన జ్ఞానాన్ని వెలికి తీయడం క్లాస్మేట్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం అని,విద్యార్థులు క్రమం తప్పకుండా ఒక ప్రణాళిక ప్రకారం చదివినట్లయితే చక్కటి ఫలితాలు సాధించే అవకాశం ఉందని అన్నారు.మండల స్థాయిలో నిర్వహించిన ప్లీజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంతటి మొదటి స్థానం సాధించగా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండవ స్థానాన్ని సాధించింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ మరియు ఆవోప ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, రమణ, ఎం.రామకృష్ణ, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, స్వరూపారాణి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, దేవరాజ్, శేఖర్, విజయలక్ష్మి, సంధ్య తది పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 03 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగుచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు మా రేవంతు

– సీఎం హోదా మరిచి అలనాటి మిత్రులతో ముచ్చట్లు
– గురువులతోనూ మాటామంతి
– ప్రత్యేక ఆకర్షణగా తైలం శంకర్ ప్రసాద్
– ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ పై ప్రశంసల జల్లు
– ముఖ్యమంత్రి స్నేహితురాలు వాకిట శ్రీదేవి

వనపర్తి ప్రతినిది మార్చి3: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా వనపర్తి లో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక కార్యక్రమాలతో పాటు నివాసమున్న వనపర్తి పట్టణంలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అద్దెకు నివాసం ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని ఆత్మీయ పలకరింపతో పాటు చిన్ననాటి స్నేహితులను, గురువులను సైతం ఆప్యాయంగా ఆత్మీయంగా పలకరించారు. ఎవరు ఊహించని రీతిలో సీఎం హోదాను పక్కనపెట్టి రెండు గంటలపాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం కోసమెరుపు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన చిన్ననాటి మిత్రుడు వనపర్తికి రావడంతో తోటి స్నేహితులు మధురస్మృతులను పంచుకున్నారు. మనసున్న మారాజు రేవంతు అని కొనియాడారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మరోపక్క ఎమ్మెల్యే మేఘా రెడ్డి చూపించిన చొరవ పట్ల పలువురు ప్రశంసల జల్లులు కురిపించారు. ఈ సందర్భంగా తైలం శంకర్ ప్రసాద్ మేనకోడలైన వాకిట శ్రీదేవి చే ముఖ్యమంత్రి కి శాలువాతో సన్మానం చేయించి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వాకిట శ్రీదేవి మాట్లాడుతూ.. 1983-85 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వనపర్తి నందు నాతోపాటు బైపిసి విద్యను అభ్యసించారన్నారు. ఆ రోజుల్లోనే ఆయనకు స్నేహితులు అంటే చాలా అభిమానం ఉండేదన్నారు. స్నేహితుల కోసం ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిత్వం, ధైర్యము పట్టుదల సంకల్పము ఆత్మవిశ్వాసంతో పరిస్థితులను సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్లేవారని గుర్తు చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక రెండవ ముఖ్యమంత్రిగా మా స్నేహితుడు ఉండడం మంచి పనులు చేస్తుండటం ఆనందపడుతున్నామన్నారు. ఇదే క్రమంలో మేము 14 నెలలుగా తనని అభినందించడానికి సమయం కోసం వేచి చూసమని అది ఆదివారం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కి వెయ్యికోట్ల రూపాయల పనులలో భాగంగా తను చిన్ననాటి మిత్రులు కాలేజీ మిత్రులు అందరికీ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వేదిక కల్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి క్యాంప్ ఆఫీసులో మంచి విందు భోజనం పెట్టించడమే కాకుండా, భోజన విరామ సమయంలో సుమారుగా రెండు గంటల సమయం మాతో కేటాయించి పేరుపేరునా అందరినీ పలకరిస్తూ 40 సంవత్సరాల కింద ఉన్న మా స్నేహితుడు రేవంతు సీఎం అయినప్పటికీ కూడా కించిత్ సీఎం హోదా చూపకుండా కాలేజీలో ఎలా ఫ్రెండ్స్ తో మాట్లాడేవారో అంతే ఆత్మీయంగా అభిమానంగా ఆప్యాయతగా మాట్లాడి మా అందరిని ఆనందపరిచాడన్నారు. మా జీవితానికి మరచిపోని మధురానుభూతులను అందించిన విషయంలో కూడా గొప్ప వ్యక్తిత్వాన్ని సింప్లిసిటీ ని ప్రదర్శించారాన్నారు.... మాతో కలిసి పంచుకున్న ఆప్యాయత, ఆనందము వెయ్యిసార్లు పొగిడినా సరిపోదన్నారు. మా స్నేహితుడు అప్పుడు గొప్ప వాడే ఇప్పుడు గొప్పవాడే అని మనసున్న ముఖ్యమంత్రి రుజువు చేసుకున్నాడన్నారు. నాకు మరో అరుదైన అవకాశాన్ని కల్పించి తనతో పాటు భోజనం చేస్తూ కొన్ని విషయాలను చర్చించే అవకాశాన్ని మా ఫ్రెండ్ సీఎం కల్పించారు .నేను ఉపాధ్యాయురాలిగా మా విద్యార్థుల టెక్స్ట్ బుక్స్ క్వాలిటీని పెంచమని మరియు మాకు ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన జూనియర్ లెక్చరర్ల డైట్ లెక్చరర్ ప్రమోషన్లను ఇవ్వమని కోరడం జరిగిందన్నారు. అట్లాగే 20 ఏళ్లుగా ఆగిపోయిన పిఈటిల భాషా పండితుల అప్రిడేషన్ టీచర్స్ ల బదిలీలను చేసిన యువ ముఖ్యమంత్రిగా 23 వేల ఉపాధ్యాయుల అభిమానానికి పాత్రుడైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.ఇంకా చాలా విషయాలపై సరదాగా ముచ్చడించుకోవడం జరిగిందన్నారు. ఆదివారం రోజున మా జీవితానికి దీపావళి పండుగ వచ్చిన రోజుగా మా కుటుంబాలతో రక్తసంబంధీకులతో పండగ చేసుకున్న రోజు అన్నారు.ప్రస్తుతం నేను జడ్.పి.హెచ్.ఎస్ అన్నారంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నా నేను వాకిట శ్రీదేవి తెలిపారు. ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నందుకు గర్వపడుతూ సీఎం రేవంత్ కు అభినందనలు తెలియజేసారు. నా మేనమామ తైలం శంకర్ ప్రసాద్ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా వనపర్తి లో పరిచయం అక్కర్లేని వ్యక్తి చొరవ తీసుకొని నాకు ఇంతటి అవకాశాన్ని కలిగించారని గుర్తు చేశారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. వారి కష్టానికి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో అయినా ఉన్నతమైన కార్పొరేట్ పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

అలంపూర్,మార్చి03(ప్రజా జ్యోతి) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో పద్మావతికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో పనులు జరిగేటట్లు చూడాలని కోరారు.గ్రామసభ తీర్మానం చేసిన పనులు రైతుల పొలాలలో గులకరాళ్ళు ఏరడం, మట్టి కట్టలు కట్టడం, కంప చెట్లు తొలగించడం, కాలువలలో సిల్టు పనులు కూలీలతో చేయించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులలో చెక్ డ్యాములు కట్టడం లాంటి పనులు ఈ ప్రాంతంలో లేవని, ఆ పేరుతో ఉపాధి కూలీలను ఉపాధి పనులకు దూరం చేసే ఆలోచనలు ప్రభుత్వం మానుకోవాలని కోరారు. ప్రతి ఉపాధి కూలికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని కోరారు. మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని కానీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ కూలీలకు రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. దేశంలో ఉన్న ఉపాధి కూలీలకు బడ్జెట్లో రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపార, తట్ట, బిందెలు, డ్రమ్ము ,మెడికల్ కిట్టు ఇవ్వాలని అన్నారు. లేనియెడల ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయన్న పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి

– డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు కొమ్ము భరత్

నాగర్ కర్నూల్, మార్చ్ 03 ప్రజాజ్యోతి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కల్పించాలని డి.హెచ్.పి,జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్, బండి లక్ష్మి పతి లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొమ్ము భరత్,బండి సంజయ్ లు వేములవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశాల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు అధికారం లో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను నిర్లక్ష్యం చేసి యువతకు ప్రధానంగా ఎస్సీ,ఎస్టీలకు నిరుద్యోగాలు లేకుండా ఉపాధి అవకాశాలు కల్పించకుండా దళితులను మోసం చేస్తున్నాయని అన్నారు.ప్రైవేటు సంస్థలు కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని, దళితులపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చట్టం చేసి ప్రైవేటు సంస్థలలో రిజర్వేషన్లను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారేడు శివశంకర్, జక్కయ్య, లక్ష్మయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

జడ్చర్ల : మార్చి 01 (ప్రజా జ్యోతి) ఇటీవల ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ వాహనాలను మంగళవారం ఉదయం 11 గంటలకు జడ్చర్ల ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పలు కేసులలో పట్టుబడ్డ ఒక మారుతి ఓమ్ని, ఒక మారుతి షిఫ్ట్ డిజైర్ కార్లకు మంగళవారం జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వేలం వేనున్నట్లు తెలిపారు వేలంలో పాల్గొన్న తలచిన వారు 5000 రూపాయలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని. వేలంలో వాహనం పొందని వారికి తిరిగి వారి డిపాజిట్ డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఇతర విషయాల కొరకు జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ కార్యాలయంలో సంప్రదించాలని ఎక్సైజ్ ఎస్సై కార్తీక్ తెలిపారు.

ప్రజావాణికి 35 ఫిర్యాదులు

గద్వాల మార్చి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 35 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు లతో కలసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం దూర ప్రాంతాల నుండి నమ్మకంతో వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అడ్డాకులలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

అడ్డాకుల. మార్చి 03 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్.సి కాలనిలో అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిసిసి ప్రధాన కార్యదర్శి గంగుల విజయమోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామన్న, మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు హన్మంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వేగనాథ్, అజమ్ భాయ్, మోహన్, బాలరాజు, వెంకటయ్య, శ్యామ్ పాల్గొన్నారు.

జేఎన్టీయూ క్యాంపస్ ఏర్పాటుకు కృషి చేయాలి

– విద్యా మండలి చైర్మన్‌ను కోరిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్,మార్చ్ 03(ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ శాసనసభ్యుడు డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సోమవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డితో హైదరాబాదులోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు.ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో %జేఎన్టీయూ% క్యాంపస్ ఏర్పాటు చేయాలలి కోరడం జరిగింది. క్యాంపస్ కు సంబంధించిన మౌలిక వసతులు, ఏర్పాటు,ఏఏ కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని అందుకు సంబంధించిన వెసులుబాటు చర్యల గురించి సవివరంగా చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి స్పందిస్తూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం కావడం వల్ల %జేఎన్టీయూ% ఏర్పాటుకు తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారని ఎమ్మెల్యే అన్నారు.కళాశాల ఏర్పాటు కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని,ఎమ్మెల్యేతో కలిసి కృషి చేస్తానని చైర్మన్ వివరించారని ఎమ్మెల్యే అన్నారు.

విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 03 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో సోమవారం లయన్స్ భవనం నందు లయన్స్ క్లబ్ భీమా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది అని లయన్ క్లబ్ అధ్యక్షులు డి.వి చారి తెలిపారు. విజన్ డిస్టిక్ చైర్పర్సన్ కడుమూరు శ్రీనివాస్ సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టిన కంటి వైద్య శిబిరంలో దాదాపు 60 మందికి కంటి పరీక్షలు చేయగా 57 57 మందికి సమస్యలు గుర్తించి శాస్త్ర చికిత్స అవసమని సూచించగా, 42 మందిని కంటి ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మిగతావారిని వచ్చే నెలలో తరలిస్తామన్నారు. కంటి ఆపరేషన్ తర్వాత రోగులకు ఉచిత మందులు , కళ్లద్దాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మక్తల్ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్,సభ్యులు మఠం వాదిరాజ్, మామిళ్ల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్

భీమదేవరపల్లి మార్చ్ 3 ప్రజా జ్యోతి: హుస్నాబాద్ నియోజకవర్గం భీమదెవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన జె ఎస్ ఆర్ టీ సభ్యులు, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి అభిమాని కాదాసు పవన్ అమ్మ కాదాసు స్వరూప అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు .వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వీరి వెంట గ్రామస్తులు టీం సభ్యులు ఉన్నారు .

కంట మహేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు

రాయపర్తి ,మార్చి 3 ,ప్రజాజ్యోతి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారం కంరమేహేశ్వర స్వామి పండుగ ఉత్సవాలలో భాగంగా స్థానిక గౌడ సంఘము విజ్ఞప్తి మేరకు శ్రీ కంర మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు కళ్యాణ మహోత్సవ ఉత్సవాలలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల వేల్పు కంరమహేశ్వర స్వామి దయవల్ల గౌడ కులస్తుల కుటుంబాలు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో బిలసిల్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక గౌడ సంఘము నాయకులు, మండల పార్టీ నాయకులు, జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్ , లేత కుల రంగారెడ్డి,స్థానిక నాయకులు, కుల సంప త్ తదితరులు. పాల్గొన్నారు.

లంబాడీ బాషను అధికార బాషా చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం

సంగెం,మార్చి03(ప్రజాజ్యోతి): గీసుగొండ మండలంలోని హర్యతం డ గ్రామపంచాయితీ లంబాడీ భాషను అధికార బాషా గా చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారని ఆ గ్రామపంచయితికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని లంబాడీ బాష లిపి వైటర్ ధరవాత్ సాంబయ్య నాయక్ అన్నారు.ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడు తూ..లంబాడీ బాషను అధికార బాషాగా చేయాలని అన్ని గ్రామపంచా యితీలలో ఏకగ్రీవ తీర్మానాలు చేసి నా వాట్సాప్ నెంబర్ 961894 0595 కు పంపించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని మండలాల జెడ్పిటీసీ, ఎంపిటీసీ,ఎంపిపిలు,జెడ్పి చైర్మన్లు కావాలనుకునేవాళ్ళు తప్పనిసరిగా గ్రామపంచాయితిలుగా ఏకగ్రీవం చేయలని సాంబయ్య నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్కపల్లిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన ఎస్సై పవన్ కుమార్

భూపాలపల్లి బ్యూరో మార్చి 3 (ప్రజా జ్యోతి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎన్కపల్లి గ్రామంలో సోమవారం ఉదయం ఎస్సై కె.పవన్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సేర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానస్పదంగా ఏమైనా కనిపిస్తే వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు వాహన పత్రాలను పరిశీలించారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటుచేసి ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు బండి ఇవ్వవద్దని,గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహాదేవపూర్ కాటారం మండలాల పరిధిలో లో గల అడవులలో పెద్దపులి సంచరిస్తుందని ఫారెస్ట్ అధికారులు గుర్తించినందున గ్రామస్తులు అడవుల్లోకి వెళ్ళవద్దని,తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు,పున్నం, కానిస్టేబుల్స్ చంద్రమోహన్, తిరుపతి మరియు తెలంగాణ స్పెషల్ పోలీసులు, గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దొంతి అవియుక్త్ రెడ్డి

నర్సంపేట/ప్రజాజ్యోతి నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతి చెందగా వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి,10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయగా మృతుని కుటుంబానికి అందచేసిన నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్, బత్తిలి మహేష్,బేతి భరత్,స్వామి, రవి,దీక్షపతి,కళ్ళపెల్లి రాజేష్, అరుణ్,అరవిందు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోతే పోరుబాట పడతాం

* వ్యవసాయ సహాయ సంచాలకులకు వినతిపత్రం
* విచారణ పారదర్శకంగా చేయాలి
* కంపెనీల ఆర్గనైజర్లపైన పీడీయాక్ట్ పెట్టాలని డిమాండ్
* రాజకీయ పార్టీల అండతో ప్రజలను మోసం చేయడంపై ఆగ్రహం
* ఆర్గనైజర్లకు సంబంధించిన ఎరువుల దుకాణాలను సీజ్ చేయాలి
* ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

వెంకటాపురం,మార్చి3 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వ్యవసాయ శాఖా పనితీరు సరిగాలేదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు.సోమవారం వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మను నాయకులు కొర్స నర్సింహా మూర్తి,ఉయిక శంకర్,పూనెంసాయి వెంకటాపురం మండల కేంద్రం లోని వ్యవసాయ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందిచారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మొక్కజొన్న కంపెనీల పేరుతో ఆర్గనైజర్లు రాజకీయ పార్టీలను అడ్డు పెట్టుకొని రైతులను కోట్ల రూపాయలకు ముంచేసారని అవినాష్ వర్మ కు తెలిపారు.బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అని చెప్పి రైతులకు కంపెనీ అగ్రిమెంట్స్ ఏమి ఇవ్వలేదనని అన్నారు. ఎకరానికి మూడు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని నమ్మబలికి నట్లు వివరించారు.పంట దిగుబడి రాకపోతే కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పిస్తానని రైతులకు తెలిపినట్టు వ్యవసాయ అధికారికి తెలియజేసారు.గత పదిహేను రోజుల నుండి రైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వ లేదన్నారు.సింజెంట,హైటేక్,మోన్సెంట,సీపీ వంటి విదేశీ విత్తన కంపెనీల ఆర్గనైజర్ల పైన ఇంతవరకు ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మను నాయకులు నిలదీశారు.ఆర్గనైజర్ల ఎరువుల దుకాణాలను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి లక్ష యాభై వేలు,ప్రతి ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయలు కౌలు కంపెనీ నుండి అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.రైతులు కంపెనీ మేనేజర్లతో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.విచారణ పారదర్శకంగా జరిపించాలని కోరారు.రైతులకు న్యాయం చేయకపోతే పోరుబాట పడతామని హెచ్చరించారు. మొక్కజొన్న రైతుల పైన రాజకీయ పార్టీల వైఖరి ఏమిటని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేసే ఆర్గనైజర్లను పార్టీల నుండి బహిస్కరించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు.

ఎండాకాలంలో కూడా చెరువులు మెత్తడి పడేవి

* ఆకేరు వాగు ఎండింది.. అన్నదాత కడుపు మాడింది..
* కానరాని ఎస్ఆర్ఎస్ పి నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రావూరు రైతులు..
* కాంగ్రెస్ వస్తేనే రైతులకు కష్టాలు తప్పవు
* మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి, మార్చి 03 (ప్రజాజ్యోతి) సాగునీరు లేక బోర్లు పడక అరి గోసలు పడుతున్న అన్నదాతకు అండగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని, చేసేది ఏమి లేక చావే మాకు శరణ్యం అని నీరు కోసం బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్న రైతులు, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి ఫోన్ చేసి తమ గోడు వెళ్ళబోసుకోగా వెంటనే స్పందించి పార్టీలకు అతీతంగా రైతుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఈ ఎన్ సి, ఎస్ ఈ , ఈ ఈ, డి ఈ ల తో ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరడం జరిగింది. గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లో ఎండాకాలం లో కూడా చెరువులు మెత్తడి పడేవని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఈ ఆకేరు వాగు చెక్ డ్యామ్ లు ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని, ఈ చెక్ డ్యామ్ ల మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం,సోమారం జామ స్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగవుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ కమలా పంతులు, మాజీ సర్పంచులు చింతపట్ల మారుతి సోమేశ్వరరావు, బండి సంతోష్, ఆమడగాని రాజు యాదవ్,విజయ్, మాడుగుల రాజు ఎంపిటిసి పర్వతగిరి,మాజీ ఉపసర్పంచ్లు ఆమ్లా నాయక్,నరేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, పార్టీ గడ్డి యాకయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్, గ్రామస్తులు రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించాలి

* ఎండిపోయిన పంటల నష్టపరిహారం ఇవ్వాలి
* ఆర్డిఓ డిఎస్ వెంకన్నకి సిపిఎం వినతి

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 03 (ప్రజాజ్యోతి) : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మరియు రెవిన్యూ పరిధి లోగల ఈ యాసంగి సీజన్లో వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని, వాటికి సాగునీరు అందించాలని ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని సిపిఎం బృందం సోమవారం ఘనపూర్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ నియోజకవర్గ మరియు రెవెన్యూ డివిజన్ పరిధిలో గల రైతులు ఈ యాసంగి సీజన్లో వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. పంట లు ఎండిపోకుండా దేవాదుల ద్వారా ఎక్కడైతే పంటలు ఎండిపోతున్నాయో అధికారులతో తక్షణమే సర్వే చేపట్టి సాగునీరు అందించాలని కోరారు. ఇప్పటివరకు ఎండిపోయిన పంటలకు (వరి మొక్కజొన్న ఇతర పంటలు) ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడిన రైతన్న పెరిగిన పెట్టుబడులతో సతమవుతమవుతూ పంట సాగు చేస్తే సాగునీరు లేక దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఈ నియోజకవర్గంలో ధర్మసాగర్ ఘన్పూర్ అశ్వరావుపెల్లి మల్లన్న గండి మొదలగు రిజర్వాయర్లు ఉన్నాయని అధికారులు సరైన అంచనా తో వ్యవహరిస్తే పూర్తిగా సాగునీరు అందుతుందని అన్నారు. అక్కడక్కడ కాలువలు సరిగా లేక కూడా సాగునీరు అందటం లేదని వెంటనే కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య కత్తుల రాజు, చినుముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు

అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరగాలి
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి బ్యూరో మార్చి 3 (ప్రజాజ్యోతి) ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని అక్రమ రవాణా పై నిరంతరం పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం,నూతన రీచ్లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్ల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు , ఇరిగేషన్ ఈ ఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

* డీసీపీ రాజమహేంద్ర నాయక్

పాలకుర్తి మార్చి 03(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారు లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాలను విజిట్ చేసి ప్రిన్సిపాల్ తో పరీక్షలకు సంబంధించిన భద్రపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్, లింగారెడ్డి, సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తునికి ఆకు ప్రూనింగ్ పనులను ప్రారంభించాలి

ఏ ఐ కె ఎమ్ ఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గుజ్జ దేవేందర్

కొత్తగూడ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి ఈ సంవత్సరంకు తునికి ఆకు టెండర్లను వేయడంలో ఆలస్యం అయినందున ఆదివాసి ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే టెండర్ల వేపించి ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని కొత్తగూడ అటవీ శాఖ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ మనోజ్ కు ఈరోజు అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) మండల కార్యవర్గం ఆధ్వర్యంలో గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం అఖిలభారత రైతుకు లి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ దేవేందర్ మాట్లాడుతూ ఆదివాసుల జీవనాధారమైన రెండవ పంట తునికి ఆకుపంటని ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగా టెండర్ల పనులు సకాలంలో ప్రారంభించకపోవడంతో ఆదివాసులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తుని ఆకు కట్టకు రూ 6 రూపాయల చొప్పున చెల్లించాలి .తునికాకు కళ్ళ మీద జరిగే అన్ని రకాల పనులు కూలి రేట్లు ఉల్టా పల్టా రేట్లు పాత రేట్ల మీద 30% అదనంగా పెంచి ఇవ్వాలి. కళ్ళేదారులు గిర్ధవార్ల జీతాలు లోడింగ్ అన్లోడింగ్ వంటి అన్ని రకాల పనులకుపాత రేట్లపై అదనంగా 30% ధరలను పెంచి వ్వాలి.తునికి ఆకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలి.తునికాకు ఆకు సేకరణ సందర్భంగా తగిన నష్టపరిహారం చెల్లించాలి ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షలు దెబ్బలు తగిలిన వారికి రెండు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి.పెండింగ్ లో ఉన్న బోనసులు వెంటనే చెల్లించాల నీ వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీసంఘం నాయకులు దేవుల పల్లి మంగన్న,శ్రీశైలం,పైడి, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పదవ తరగతి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుంది

నర్సంపేట/ప్రజాజ్యోతి రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పేరుతో ఓ వర్గానికి వంత పాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుంది, వెంటనే ఎస్ఎస్సి ఇఆర్టి తీసుకున్న దిక్కుమాలిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పరీక్ష సమయాలు ఉదయం వేళలో నిర్వహించాలి. ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం రంజాన్ మాసం పేరు చెప్పి పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళలో మార్పులు చేస్తూ ఎస్సీఈఆర్టీ తీసుకున్న దిక్కుమాలిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వరంగల్ డీఈఓ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ఎర్రటి ఎండలను చూసి తల్లిదండ్రులు మరియు విద్యావేత్తలు వైద్యులు ఒంటిపూట బడులు నడపాలని విజ్ఞప్తి చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో ఈ దిక్కుమాలిన నిర్ణయాన్ని తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు, ఈనెల 6వ తేదీ నుండి జరిగే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నము 12:15 నుండి 3:15 వరకు సమయం నిర్ణయిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒక సర్కులర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రంజాన్ మాసం కు విద్యార్థుల పరీక్షలకు ఏం సంబంధం ఉందో విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి విద్యార్థులకు సమాధానం చెప్పాలి. విద్యార్థి మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో మిట్టమధ్యాహ్నం మండుటెండల్లో పరీక్షలు నిర్వహించమని ఏ విద్యావేత్తలు వైద్య నిపుణులు సలహా ఇచ్చారో రాష్ట్రవ్యాప్తం తెలియజేయాలి,ఈ రాష్ట్రం ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం సిగ్గుచేయడానికి మండిపడ్డారు, ఎస్సీఈఆర్టీలో పనిచేస్తున్న అధికారుల మతిభ్రమించి నట్టుందనీ,అందుకే ఇలాంటి పనికిమాలిన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష సమయాలు ఉదయం వేళలో నిర్వహించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందనీ, లేదంటే జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఏబీవీపీ హెచ్చరిస్తుందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్ల అజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు

సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 03(ప్రజాజ్యోతి): ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి వారికి కావలసిన మందులను కూడా ఉచితంగానే అందజేస్తున్నామని సువర్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు చెప్పారు.సువెన్ ఫార్మా వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉచిత వైద్య సివెన్ ఫార్మా పక్కన గల భరోసా సెంటర్లో శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని సువెన్ ఫార్మ పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమన్నారు.ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని కోరారు.సూర్యాపేట పరిసర ప్రాంతాలలో ఎక్కువమంది డయాబెటిస్,బీపీ లాంటి జీవనశైలి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని,ప్రజల ఆరోగ్య విషయంలో ఇలాంటి వ్యాధులు కొంచెం కలవరం పెట్టడం బాధాకరమన్నారు.పోషక విలువలు కలిగిన మంచి ఆహారాన్ని,ఆరోగ్య నియమాలను,వ్యాయామ నియమాలను అవలంబిస్తూ జీవనశైలి వ్యాధులను నివారించుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం

కోసం సువెన్ ఫార్మా నిరంతరం ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతుందని హామీ ఇచ్చారు.ప్రతి వైద్య శిబిరంలో నెలకు సరిపడామందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్,గైకనాలజిస్ట్,ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచి అన్ని రకాలుగా పరీక్షలు ఉచితంగా జరుపుతున్నామని వివరించారు.ప్రజల ఆరోగ్యం కోసం సువన్ ఫార్మా చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకొని వ్యాధులను తగ్గించుకోవాలని,తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని రమేష్ బాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఇన్చార్జి పిఎస్ఎన్ మూర్తి,కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ వరప్రసాద్ రెడ్డి,హెచ్ఆర్ హెడ్ వెంకట రమణ,పీవీ రమణ,ఎం వి రమణ,డిప్యూటీ మేనేజర్ సైదులు,క్యాష్లన్ మేనేజర్ జీవన్ నాయక్,సువేన్ సిబ్బంది,పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

కోదాడ టౌన్, మార్చి 3 (ప్రజా జ్యోతి): కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన

కార్యదర్శి పశ్య పద్మ అన్నారు.కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లోని ఎల్ఐసి ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌలు రైతు సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా రైతులతో పాటుగా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి అని తీర్మానం చేసామన్నారు. మన రాష్ట్రంలో 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు . ఇందులో గణనీయంగా పత్తి పంటను కౌలు రైతులు కూడా సాగు చేస్తున్నారన్నారు. ఈ పత్తి పంటకు వచ్చే గులాబీ రంగు రోగాన్ని నిరోధించడానికి లక్నోలో ఉన్నటువంటి నేషనల్ బొటానికల్ రీసెర్చ్ సెంటర్ ఒక మంచి టెక్నాలజీని కనిపెట్టింది అన్నారు. ఈ టెక్నాలజీని అంకుర్ అనే కంపెనీ తనను కలుపుకొని డెవలప్ చేయాలని కొరతా ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం యుపి ప్రభుత్వం అందుకు సిద్ధం కావద్దు అన్నారు. ఎందుకు అంటే గతంలో బిటీ వన్, బీటీ టు వీటిని తయారుచేసిన మానుసెంటు కంపెనీ బి1 బిటి టు వలన రైతులు దారుణంగా నష్టపోయారని అన్నారు. పురుగులను నియంత్రించేటటువంటి బి1 బి2 లో లేకపోయింది. ఇప్పుడు లక్షల సంఖ్యలో ఉన్న రైతులకు గొప్ప ఊరటగా లక్నోలో ఉన్నటువంటి బొటానికల్ రీసెర్చ్ సెంటర్ లో తయారుచేసిన ఈ విత్తనం తీసుకువచ్చి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో విత్తన ఉత్పత్తి చేసి రైతులకు తగ్గింపు ధరలలో విత్తనాలను అందించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ న్నామన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో రైతు సృష్టించే 70% సంపదను విత్తనాలను సృష్టించే కంపెనీల, ఎరువుల కంపెనీల, వ్యవసాయ యంత్ర పనిముట్ల కంపెనీల కు పోతా ఉన్నట్లు కనిపిస్తుంది అన్నారు. రైతులకు 30 శాతం మాత్రమే అందుతుంది అని ఐరోపా స్వచ్ఛంద సంస్థ ఓఈసీడి వ్యక్తం చేసింది. ఈ 70 శాతం ప్రైవేట్ కంపెనీల దోపిడీ చేయకుండా మార్కెట్ నియంత్రణ చట్టం, విత్తన చట్టం కూడా తీసుకుని రావాల్సిన అవసరం ఉంది అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అదేవిధంగా రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 13 సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులను రైతులను రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి అని వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ కొప్పోజ్

సూర్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి అన్నంపాపిరెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లి ప్రసాదు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీను జిల్లాప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య బెజవాడ వెంకటయ్య ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామారావు కొత్తగూడెం అధ్యక్షులు నెహ్రూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బండమీద వెంకటయ్య రైతులు నరసింహారెడ్డి యలమంద నాగేశ్వరావు సంజీవరెడ్డి నరసయ్య దాసబోయినరామయ్య వెంకయ్య పాపిరెడ్డి తదిత రైతులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలి: సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్

హుజూర్ నగర్, మార్చి 3 (ప్రజా జ్యోతి): ఈనెల 8న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను

విజయవంతం చేసేందుకు కృషి చేయాలని న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ సూచించారు. సోమవారం న్యాయవాదులతో, పోలీస్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసి సూర్యాపేట జిల్లాలో హుజూర్ నగర్ మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేయడం గర్వకారణమని అదే వరవడిని వచ్చే లోక్ అదాలత్ లో కూడా కొనసాగించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడంతో సత్వర న్యాయం లభిస్తుందని కోర్టులలో పెండింగ్ కేసుల భారం తగ్గిపోతుందని ఆయన తెలిపారు. పోలీసులు న్యాయవాదులు కక్షిదారులను చైతన్యవంతులను చేసి అధిక సంఖ్యలో కేసులు రాజీ కావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాసుల రేణుకా దేవి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, రమణారెడ్డి, నారాయణరెడ్డి, వట్టికూటి అంజయ్య, గొట్టే ప్రశాంత్, కొట్టు సురేష్, కమతం నాగార్జున, పాలేటి శ్రీనివాసరావు, చక్రాల వెంకటేశ్వర్లు, ఎం ఎస్ రాఘవరావు, ప్రదిప్తి, సంధ్య, వెంకట్ రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, భానోతు శ్రీను నాయక్, డీ ఎస్ పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, హుజూర్ నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు పోలీస్ స్టేషన్ ల ఎస్ ఐ లు, న్యాయశాఖ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఎఐటీయుసి పోరాట ఫలితంగా పెరిగిన ఆసుపత్రి కార్మికుల వేతనాలు

యూనియన్ కార్మికుల హర్షం

మిర్యాలగూడ,మార్చి03, (ప్రజాజ్యోతి) : మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో సోమవారం కాంట్రాక్ట్, ఎ

ఐ టి యుసి కార్మిక నాయకత్వం మధ్య జరిగిన చర్చలో భాగంగా హాస్పిటల్ సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ వేతనాలు పెంచుటకు కాంట్రాక్టర్ ఒప్పుకున్నారు, దీంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎండి. సయీద్, కాంట్రాక్టర్ మల్లయ్య కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ గత కొంత కాలంగా కార్మికుల వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని అనేక మార్లు, అనేక పద్ధతుల్లో పోరాటాలు చేశామని దాని ఫలితంగా ఈ రోజు వేతనాలు పెంచారన్నారు.రాష్ట్రం లోనే గత 6, 7 నెలలుగా ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు.రాష్ట్రంలో అనేక హాస్పిటల్ లో వేతనాలు ఇవ్వాలని కార్మికులు, అనేక ఆందోళనలు జరుగుతున్నా యన్నారు.ఐనా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో ప్రతి నెల కార్మికులకు వేతనాలు అందించిన ఘనత ఎఐటీయుసిదే అన్నారు. ఇందుకు సహకరించిన కాంట్రాక్టర్ కు ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ ఒప్పందం కూడా అక్టోబర్ మాసం వరకే అని తెలిపారు. పెరిగిన వేతనాలు మార్చి నెల నుండి అక్టోబర్ నెల వరకే అని. ఆ తరువాత చర్చలతో కొత్త వేతనాలు అమలవుతా యని ఆయన తెలిపారు. చర్చలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను, నాగరాజు, సైదులు, కిషన్, శ్యామల, శాంతమ్మ, పర్వీన్,ఝాన్సి, సందీప్, జానకి రాముడు పాల్గొన్నారు.

రోబోటిక్స్ ప్రదర్శనలో చిట్యాల విద్యార్థుల ప్రతిభ

చిట్యాల మార్చి 03(ప్రజాజ్యోతి ప్రతినిధి) ఉప్పల్ మిని శిల్పారామంలో సోహన్ అకాడమీ నిర్వహించిన

రోబోటిక్స్ ప్రదర్శనలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే అశ్విత,ఏం సంకీర్తన పాల్గొని స్మార్ట్ సిటీ మోడల్ ను తయారు చేసి ప్రదర్శించడంతో సందర్శకులు నుంచి ప్రశంసలు అందుకున్నారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కోణం శ్రీనివాస్ మార్గదర్శకంలో అకాడమీ శిక్షకుడు అజయ్ సహకారంతో విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ ఛాలెంజ్ ను పూర్తిచేసి విజేతలుగా నిలిచారు.శనివారం నాడు సోహన్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమరగిరి సహదేవ్ విజేతలకు బహుమతి అందజేశారు.సోమవారం నాడు చిట్యాల జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి మాధవి,ఉపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్,ఏ పద్మజ,జి ఇందిరా,ఏ కవిత,ఎన్ సైదులు,సిహెచ్ ప్రసన్న, సిహెచ్ శంకర్,ఎండి సాదిక్,ఎం జానకి,ఎం సౌమ్య,తిరుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5న రాచకొండలో హుండీ లెక్కింపు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 03, (ప్రజాజ్యోతి) :

రాచకొండ లోని స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈనెల ఐదున నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి చిట్టెడి వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి పోలీసు, దేవాదాయ శాఖ కమిషనర్, రాచకొండ గ్రామ ప్రముఖులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

108 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

-108 వాహనాల ప్రోగాం మేనేజర్ నసీరుద్దిన్

నిడమనూరు,మార్చి 03(ప్రజాజ్యోతి): నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన 108 వాహనాన్ని

అత్యవసర వైద్య సేవలకు సద్వినియోగం చేసుకోవాలని 108 వాహనాల ప్రోగాం మేనేజర్ నసీరుద్దిన్, జిల్లా మేనేజర్ మధు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిడమనూరు మండల వ్యాప్తంగా గ్రామాలల్లోని ప్రజలకు ఆరోగ్య కేంద్రంలో 108 వాహనం అందుబాటులో ఉంటుందన్నారు. మండలంలోని గ్రామాల నుంచి పోన్ చేసిన వెంటనే స్థానికంగా ఉన్న 108 సిబ్బందికి సమాచారం అందించడంతో సకాలంలో చేరుకుంటుందన్నారు. ఈ కార్యాక్రమంలో సిబ్బంది యాదగిరి,ప్రతాప్, గోవింద్ ,తదితరులు, పాల్గొన్నారు.

పౌల్ట్రీ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

-బర్డ్స్ ఫ్లూ తో నష్టపోయిన రైతన్న కి ఆర్థిక సహాయం అందించాలి
-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్

హుజూర్ నగర్ మార్చి 03 (ప్రజా జ్యోతి)

పౌల్ట్రీ రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్లకు ఒకసారి పౌల్ట్రీ రంగం అతలాకుతలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగాన్ని కూడా వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించాలని డిమాండ్ చేశారు. బర్డ్ ఫ్లూ పేరుతో లక్షలాది కోళ్లు మృతి చెందుతున్నాయని దీనివల్ల పౌల్ట్రీ రంగాన్ని ఏర్పాటు చేసుకున్న రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సన్న చిన్న కారు రైతులు పౌల్ట్రీ ని ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బర్డ్స్ ఫ్లూ తో నష్టపోయిన రైతన్న కి సర్వే చేసి ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, జక్కుల రమణ మహేష్ పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం

చిట్యాల మార్చ్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి) చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అంగన్వాడి2,5కేంద్రాలలో పోషణ

మాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు అండాలు,ధనలక్ష్మి స్త్రీలకు పాలు పండ్లు అందజేసి శ్రీమంతం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవాలని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు వ్యాధుల బారిన పడకుండా రోగ నిరోధక శక్తి కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తల్లులు చిన్నారులు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారిజాత,ఆయాలు జి లక్ష్మమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన నాయకుని జన్మదిన వేడుకలు

సూర్యాపేట,ప్రజాజ్యోతి సూర్యాపేట పట్టణంలో జనసేన యువ నాయకుడు లింగరాజు యాదవ్ జన్మదిన వేడుకలు తన తోటి మిత్రులతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తన తోటి మిత్రులు మాట్లాడుతూ జనసేన పార్టీలో ప్రజలకు సేవ చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలతో మమేకం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెంచు భద్రి గౌడ్,వత్సవాయి రవి గౌడ్,ఏడు కొండలు,నాగరాజు యాదవ్,పవన్,డ్యాన్స్ మాస్టర్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలి: సిపిఎం నాయకులు

చిట్యాల మార్చి 3(ప్రజాజ్యోతి ప్రతినిధి) ఉరుమడ్ల లో పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా

సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాల కోసం 47 వ సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా, పేదలను గుర్తించి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇట్టి ఇండ్ల స్థలాల భూమి లో కొంత బాగం పల్లె పక్కతి వనం కింద చెట్లు నాటగా, మిగతా భూమిలో పద్నాలుగు మంది కి గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా, స్థలాలు చూపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పేదలను గుర్తించి ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహా,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కురుపటి లింగయ్య,జనపాల శ్రీను,కొరబోయిన వెంకటేష్,జనపాల నర్సమ్మ,మారమ్మ,,జనపాల సునీత,ఆవుల రేణుక, మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని బీపీఎం !

(ప్రజా జ్యోతి) మార్చ్ 03, బీర్కూర్ పిల్లల పై ఆదర పడకుండా,58 సంవత్సరాలు పై బడిన తల్లి దండ్రులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, 500నుండి 2000 రూపాయలకు పెంచి ఉపాధి కల్పించారు. కామారెడ్డి జిల్లా, బీర్కూర్ మండల కేంద్రంలోని , బరంగి ఏడిగి గ్రామములో బి పి ఎం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు ఇదేమిటని అడిగితే నీ ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకో మని, పై నుంచి వంకర సమాధానం చెప్పడం, బి పి ఎం 2016కు బదులు 2000 రూపాయలు మాత్రమే పింఛన్దారులకు చేతిలో పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,ఫోన్ కూడ లేకపోవడముతో ఆఫీస్ ముందు పడి గాపులు కాస్తున్నారు .ముసలి, ముతకా, ఎండకు తాళలేక కళ్ళు తిరిగి పడిపోతున్నారు. బీ పీ ఎం సమయ పాలన పాటించాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని పై వెంటనే సంబధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (52) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలు, మోసాలపై బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మహిళలను, రైతులను, కూలీలను, కార్మికులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది అన్నారు. మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ ది అని మాజీ ప్రభుత్వ విప్ గంప కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై కెసిఆర్ కేటీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి మరోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పసుల బాలమణి, గంధ్ర మధుసూదన్ రావు పార్టీ అధికార ప్రతినిధులు ఉత్తునూరు బలవంతరావు, గైని శ్రీనివాస్ గౌడ్, భాను ప్రసాద్, బాలచంద్రం, కృష్ణమూర్తి, నీరడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు

ధర్పల్లి (ప్రజా జ్యోతి) 3 మార్చి ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు అన్నారు మండల కేంద్రంలోని సోమవారం రోజు సాయంత్రం లిటిల్ హార్ట్స్ హై స్కూల్ నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు(ఫేర్వెల్ పార్టీ) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వరకు ఓకే పాఠశాలలో విద్యార్థులు కలిసి చదవటం ఒక మధుర జ్ఞాపకం అని ఆయన గుర్తు చేశారు కళాశాల విషయానికి వచ్చేసరికి ఎవరి దారిలో వారు ప్రయాణించవలసి ఉంటుందని అన్నారు ఎవరు ఎక్కడ చదివిన తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు గ్రామీణ ప్రాంతంలో పాఠశాల నెలకొల్పిన లిటిల్ హార్ట్స్ పాఠశాల యాజమాన్యం ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిందని ఆయన అన్నారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఆయన గుర్తు చేశారు పాఠశాల యాజమాన్యం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విలువలతో కూడిన విద్యను అందించడం అభినందించదగ్గ విషయమని పొగిడారు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వెనక ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని అన్నారు పాఠశాల పై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమను ఇంతకాలం ఆదరించడం సంతోషకరమని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మునుముందు కూడా వారి ఆశయాలకు అనుగుణంగా మంచి విద్యను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాధన డైరెక్టర్లు లాబిశెట్టి మహేష్ అంకం గంగా నరసయ్య ప్రశాంత్ అతిథులుగ వీజన్ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

– ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. కామారెడ్డి జిల్లా ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ (51) క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మురికి వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరఫున అభినందనలు తెలియజేశారు.ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేఖ్ సలాం కి వినతిపత్రం అందజేసిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతీ తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు.పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా పల్గుణ శుద్ధి చతుర్థి సంత చతుర్థి ప్రతి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీ లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో సోమవారం వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు యజ్ఞం సంపత్ కుమార్ శర్మ, రమాకాంత్ శర్మ, పవన్ శర్మ, వంశి శర్మ, అరవింద్ , భరద్వాజ్, సతీష్ పాండే, సందీప్ పాండే, రమేష్ జోష్, సేనాపతి, సంజీవరావు ఆధ్వర్యంలో పల్గుణ శుద్ధి చతుర్థి సంత చతుర్థినీ ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఇదే రోజున ఈ పుత్ర కామేష్టి సత్యసంతాన పూజ గత 15 సంవత్సరాలుగా ఆన వాయితిగా వస్తుందని, ఈ వ్రతం వల్ల చాలామంది దంపతులు సంతానాన్ని పొందుతున్నట్లుగా విశేష ప్రాచుర్యం ఉందని. ఈరోజు కూడా 121 మంది దంపతులచే పుత్ర కామేష్టి వ్రతంలో పాల్గొనడం జరిగిందని వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుతారి అంజయ్య, ప్రధాన కార్యదర్శి బొంబోతుల రవీందర్ గౌడ్, కోశాధికారి విశ్వంగుప్త కార్యవర్గ సభ్యులు మరియు భవాని గ్రహ మండలేశ్వర సేవా కమిటీ బృందం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సేకరణ త్వరగా జరగాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. సోమవారం పౌర సరఫరాల అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ కాలమునకు సంబంధించిన సి.ఏం.ఆర్. సేకరణకు మిల్లులను తనిఖీ చేయాలనీ అన్నారు. సహాయ పౌరసరఫరాల అధికారులు, ఎన్ ఫోర్స్ డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి సి.ఏం.ఆర్. సేకరణకు మిలర్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని, అలసత్వం ప్రదర్శించిన వారిపై చర్యలు చేపట్టాలని అన్నారు. సి.ఏం.ఆర్. సరఫరా చేయని మిల్లుల యజమానులకు నోటీసులు జారీచేయాలని తెలిపారు. 2023-24 రబీ సీజన్లో 122064 టన్నుల డెలివరీ చేసి 58 శాతం పూర్తి చేసినారని, 94,295 టన్నుల సి.ఏం.ఆర్. ను మార్చి 17 నాటికి వంట శాతం పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా 2024-25 ఖరీఫ్ సి.ఏం.ఆర్. సేకరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేయవలసిన బియ్యాన్ని జిల్లా టార్గెట్ 3 వేల టన్నుల త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ వాగు పనులు త్వరగా పూర్తి చేయండి

– బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం అందజేత

రామారెడ్డి మార్చ్ 03 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ.ఈ, కార్యాలానికి వెళ్లారు. ఈఈ లీవ్ లో ఉన్నందున చరవాణి ద్వారా మాట్లాడడం జరిగింది. వచ్చే సీజన్ వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తము రాకపోకలు సాగిస్తారు. వాహన దారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతుంది. రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వర్షాకాలము మొదలు కాక ముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగినది.డి ఎ ఓ సంతోషి ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్,రామారెడ్డి ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గంజి సతీష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు జంగం లింగం, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

మాచారెడ్డి పిహెచ్‌సిలో 21 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచరెడ్డి) మార్చ్ 3. మాచారెడ్డి ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మవారి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆదర్శ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 21 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి. అవసరమైన మహిళలకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. విహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

డబ్బులు కట్టి మోసపోయిన యువకుడు

– మాచరెడ్డి మండలంలో ఘటన

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. మిత్రుడు పంపిన లింకు డబ్బులు కట్టి మోసపోయిన కామారెడ్డి జిల్లాలోని మాచరెడ్డి మండల యువకుడు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం సర్దాపూర్ తండాకు చెందిన నునావత్ దేవేందర్ తనకు తెలిసిన ఫ్రెండ్ ద్వారా వాట్సాప్ గ్రూప్ లో ఒక లింకు రాగా అట్టి లింకు ద్వారా ఇన్వెస్ట్ చేస్తే డబ్బులు ఎక్కువ వస్తాయని చెప్పగా ఫిర్యాదుదారుడు తేదీ 22/12/24 నాడు అట్టి లింకు ద్వారా వచ్చిన నెంబర్కు మొత్తం డబ్బులు 1,23,910 రూపాయలను పంపినాడు తర్వాత తను మోసపోయినాడని తెలిసినాక 1930 కు ఫిర్యాదు చేసినాడనీ, అనంతరం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్సై మాచారెడ్డి తెలిపినారు.

శ్రీ మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

రామారెడ్డి మార్చ్ 03 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా చూడముచ్చటగా జరిపించారు. ఈ యొక్క వేడుకలు మూడవ వార్షికోత్సవము ఉన్నందున శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణం, అన్న ప్రసాదము, అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మల్లన్న దేవుని దర్శనం చేసుకుని తెలంగాణ రాష్ట్రము ఎల్లారెడ్డి నియోజకవర్గం సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఉండాలని దేవుని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు శ్రీ కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం లింగం, గొల్లపల్లి గ్రామ మలిదశ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డి మల్లేష్, మల్లేష్, కృష్ణ యాదవ్, నరేష్ సుమన్, మహేష్, కిషన్, ధర్మపురి,గ్రామ ప్రజలు యాదవ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

బీరప్ప పండుగలో పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 03. మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామ బీరప్ప అలయంలో సోమవారం బీరప్ప పండుగను కురుమ సోదరులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి కుటుంబ సమేతంగా ఊరేగింపుగా నైవేద్యాలు తీసుకువచ్చి ఆలయంలో బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు బీరప్ప పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి కుటుంబ సమేతంగా ఊరేగింపుగా నైవేద్యాలు తీసుకువచ్చి ఆలయంలో బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు బీరప్ప పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.బీరప్ప పండుగ వేడుకల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే పాలుగోన్నారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ను గ్రామ కురుమ సోదరులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎక్లరా గ్రామ బి ఆర్ స్ నాయకులు సోమన్న వాలంకే రాకేష్, ప్రభాకర్, మిథున్, మరోతి కురుమ సోదరులు తదితరులు పాలుగోన్నారు.

వికసిత్ భారత్ యువ పార్లమెంట్ నోడల్ జిల్లాగా సిద్దిపేట

* యువత విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి :ప్రిన్సిపాల్ డా జి. సునీత

సిద్దిపేట ప్రజాజ్యోతి: దేశంలో యువత యొక్క ఆలోచన విధానాన్ని, అభిప్రాయాలను పాలసీ విధానంలో పొద్దుపరచి, ప్రపంచంలోనే భారత్ ను అత్యంత శక్తి వంతమైనా దేశంగా తీర్చి దిద్దేందుకు, ప్రతిష్టాత్మకంగా భారత యువ జన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ కార్యక్రమానికి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం అన్నారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత . రాష్ట్రంలో నోడల్ జిల్లాగా కళాశాలగా ఎంపికయిందని, దీని పరిధిలో మెడ్చల్ మల్కాజి గిరి జనగాం జిల్లాలు ఈ నోడల్ సెంటర్ పరిధిలో కి వస్తాయని అన్నారు సిద్దిపేట జిల్లాలోనీ యువకులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. జి. సునీత తెలిపారు.జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారిని జాతీయస్థాయికి(పార్లమెంట్)పంపించడం జరుగుతుంది.అన్నారు యువ పార్లమెంట్ ఫెస్టివల్ లో పాల్గొన్న తలచు కున్న వారు గూగుల్ లో మై భారత్ పోర్టల్ లో మెగా ఈవెంట్ ను క్లిక్ చేయడం ద్వారా యువత నమోదు కావచ్చు. అన్నారు విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ గురించి మీరు ఏమనుకుంటున్నారు అనే అంశంపై ఒక నిమిషం వీడియో రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు అప్లోడ్ చేయాలి అన్నారు . రిజిస్ట్రేషన్ కార్యక్రమం మర్చి 9 వ తారీకు వరకు ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, కార్యక్రమ అధికారులు డా. ఎం. శ్రద్ధానందం, జి. కిరణ్ లు పాల్గొన్నారు.మిగితా వివరాలకు 970442 5028 9000103953 సంప్రదించాలి అన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)03 మార్చి-2025, పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎం ఏన్ .కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు.ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని , చెప్పారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా దారుల నుండి 12-20 ఎకరాలు స్వాధీనం

* హెచ్చరిక బోర్డులు పెట్టించిన ఆర్ ఐ

కొల్చారం (ప్రజాజ్యోతి) ప్రభుత్వ భూమిని కొందరు ఎలాంటి దృవపత్రాలు లేకుండా అక్రమంగా కబ్జా చేసిన భూమిని పరిశీలించి మండల రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా గుర్తించి హెచ్చరిక బోర్డులను పెట్టారు. సోమవారం నాడు మండలం పరిధిలో నీ రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 373 సర్వేనెంబర్లో కొంత మంది అక్రమార్కులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న విషయం తెలిసిన కొల్చారం మండల రెవెన్యూ అధికారులు కబ్జాకు గురైన తేనెల కుంట 4- 20 ఎకరాలు, కప్పల కుంట 4-00 ఎకరాలు ప్రభుత్వ స్థలం 4 -00 ఎకరాలు మొత్తం 12 -20 ఎకరాలు అక్రమణకు గురైన భూమిని రెవిన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకున్నారు.అట్టి భూమిలోకి ఎవరు వెళ్లినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ హెచ్చరించారు. వెంటనే రెవిన్యూ సిబ్బందితో ప్రభుత్వ భూమిగా తెలిపే హెచ్చరిక బోర్డును పెట్టారు. ఈ కార్యక్రమంలోరెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కానిస్టేబుల్ కిరణ్ కుమార్ రాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా దాబా హోటల్‌లలో మద్యం విక్రయాలు

- సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న ప్రజలు
- ఎక్సైజ్ అధికారుల పనితీరు మార్చుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను

మనోహరాబాద్, మార్చ్ 03 (ప్రజా జ్యోతి) మనోహరాబాద్ మండలంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న దాబా హోటలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. హైదరాబాద్ నుంచి 44వ జాతీయ అర్హత నాగపూర్ వరకు పెళ్లి రహదారిలో యాదవ్ మద్యం అమ్మకాలు జరుగుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోకుండా అందిన కాడికి దోచుకొని దాబా హోటల్ లలో మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. నాగపూర్ మహారాష్ట్ర గుజరాత్ వెళ్లే లారీ డ్రైవర్లకు అడ్డగోలు రేట్లతో అమ్మకాలు జరుగుతున్న దాబా హోటల్ నిర్వాహకులపై ఇప్పటివరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు జాడా లేదు ఎక్సైజ్ అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయకుండా తమకు తోచింది అందిన కాడికి దోచుకొని మౌనం పాటిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు తాబా హోటల్ నిర్వాహకులు మద్యం అమ్మకాలు జరుపుతున్నారని భూ కబ్జాదారులతో పాటు పలువురి సెటిల్మెంట్ దంతాలు కొనసాగుతున్న అని పలువురు విమర్శిస్తున్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలి

* పాత జిఓ ల స్థానంలో కొత్త జీవోలు ఇవ్వాలి
* సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్

జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) రాష్ట్రంలో అమలు అవుతున్న కనీస వేతనాలు పెరుగుతున్న ధరలతో సరిపోక కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణ మే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం 26,000 ఇవ్వాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యం లో కనీస వెతనాల క్యాంపెయిన్ కి సంబంధించిన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం సరిపోక పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందు లకు గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు పెంచకవడం సరైనది కాదని, కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు, యజమానులకు మాత్రం మేలు చేయడం సరైన పద్ధతి కాదని కార్మికులు ఉత్పత్తి చేస్తే ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను కాదని పెద్దల కోసం పనిచేయడం సరైనది కాదని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు పెద్ద ఎత్తున కర్మికులను సమీక రించి ఆందోళనలను చేస్తామని అన్నారు. ఈ నెల 7వరకు జరిగే కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం పెంచ కుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేంద్ర యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజి రెడ్డి, ఆల్ప యూనియన్ జనరల్ సెక్రెటరీ రవి, మహేంద్రా ట్రాక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ వంశీ, నాయకులు నరేష్ మహేష్ విజయ్ సూరి ఉమా మహేశ్వరరావు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)03, మార్చి-2025, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో. జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్ ,తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్ పాల్గొన్నారు.

కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న నరేష్ బాబు దంపతులు

* ప్రతి ఇంటి నుండి భద్రాచల రామయ్యకు గోటి తలంబ్రాలు వెళ్ళాలి
* భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

రాయపోల్ మార్చి3 ప్రజాజ్యోతి : కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యానానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ గంటపాటు చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నాడు సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు దంపతులు. వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారికి తన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఓలిచి అందించే తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొనాలన్నారు. గ్రామ, గ్రామాన పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన నర్సారెడ్డి

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక, కుకునూరుపల్లి : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సోమవారం లకుడారం, మాత్ పల్లి, మేదినిపూర్ గ్రామాల్లో సీసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారాఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తున్నట్లు, సిసి రోడ్లు లేని ఎస్సీ వార్డుల్లో త్వరలో ఎస్సీ కోటాలో నిధులు మంజూరు చేసి సిసి రోడ్లు వేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమ్ రెడ్డి, కుకునూరు పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య, మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డేమైనా రవీందర్, మల్లేష్, రాజలింగం, రమేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఇండ్ల కనకయ్య, వెంకట్, బొబ్బాయిపల్లి మహేందర్ రెడ్డి, మాతపల్లి కిష్టారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ దేవాలయం 18వ కళ్యాణ మహోత్సవం

జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండల కొల్లూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 18వ కళ్యాణ మహోత్సవం నిర్వాహకురాలు శ్రీమతి భ్రమరాంబ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. మార్చ్ తేదీ 6, 7 గురు శుక్రవారం రోజున అమ్మవారి కళ్యాణం బోనాల ఊరేగింపు పోతురాజుల విన్యాసాలు గొల్ల బిర్లా ఆటపాట ఒగ్గు కథ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారి కుమారుడు డా.కోటధన్ రాజ్ గౌడ్ సామాజికవేత్త ఆలయ కమిటీ చైర్మన్ తెలియజేశారు. ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని రాజకీయ ప్రముఖులు ఉన్నతాధికారులు పాల్గొంటారని వారు తెలియజేశారు.

అంగన్వాడి కేంద్రంలో గుడ్ల కరువు

జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

ప్రజా జ్యోతి,రేగోడ్: మండల పరిధిలోని మర్పల్లి లోని అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మహిళలకు పిల్లలకు గుడ్లను ఇవ్వడం లేదు ఎందుకని అంగన్వాడి టీచర్లను ప్రజలు ప్రశ్నిస్తే కొందరికే వచ్చినయ్ ఇంకా కొందరికి రాలేవు అని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఉపాధి లేక స్థానికులు ప్రజలు ఎదురు చూస్తున్న నిమ్స్ కొరిడార్

జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కేంద్ర జహీరాబాద్ లో గల నిమ్స్ కొరిడార్ దాదాపు 13వేల ఎకరాలకు భూమి అలర్ట్ చేయడం జరిగింది. గత 15 సంవత్సరాల నుండి ఇదిగో నిమ్స్ అదిగో నిమ్స్ అంటూ పప్పం గడపుడే అవుతుంది స్థానిక యువత చదువు పూర్తి చేసుకొని నాకు ఉద్యోగాలు వస్తాయని గత 15 సంవత్సరాల నుండి డిగ్రీలు పీజీలు పూర్తి చేసుకుని ముసలి వాళ్లు అయ్యే పరిస్థితి కి వస్తున్నారు. కానీ జహీరాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలైడీ హోండై కి 400 ఎకరాలు కేటాయించా మని ఐటీ ఫార్మా స్పోర్ట్స్ ఆటోమొబైల్ విత వివిధ ఇండస్ట్రీలో ఏర్పాటు చేస్తా మని చెప్పడమే జరుగుతుంది గానీ ఏ పని ముందుకు సాగడం లేదు.మరొకసారి ప్రభుత్వాన్ని గుర్తు చేయదలుచు కున్నాను తెలంగాణలో నిరుద్యోగం పెరుగుతుంది ముఖ్యంగా మా జహీరాబాద్ న్యాల్కల్ ఝరాసంగంలో యువత యువకులు ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు మా ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలందరూ ఆశతో ఎదురు చేస్తున్నారు.

ఘనంగా ఉన్నత పాఠశాల స్వయం పాలన దినోత్సవం

జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) పిచేర్యాగడి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం కోహిర్ మండలం పిచేర్యాగడి ఉన్నత పాఠశాల సోమవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం తేజేష్, ఎంఈఓ రాజేష్, డిఈఓ నాగేష్ ఉపాధ్యాయులుగా స్వాతి, అక్షయ, స్నేహ, సుప్రియ, రోహిత్, ఇస్మాయిల్, కార్తీక్, పవన్, అభిషేక్, షైబాజ్ విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని ఒకరోజు ఉపాధ్యాయునిగా పాఠాలు బోధిస్తేనే ఉపాధ్యాయుని విలువ తెలిసిందని తెలియ జేశారు. మాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన పాఠశాల ఉపాధ్యాయులందరికీ పేరు పేరునా మా యొక్క కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు పట్లోళ్ళ సురేష్, ఉపాధ్యాయులు గురు లింగయ్య, వలి, ఎల్సి, పద్మయ, స్వాతి, శరణప్ప, హెప్సిబా పర్యవేక్షించారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ధ్వసం చేసినా వారిని కఠినంగా శిక్షించాలి

* గిరిజనులు ఆత్మగౌరాన్ని దెబ్బతీసేలా చేయద్దు పోలీస్ కమిషనర్ నిర్లక్ష్యం వహించవద్దు
* గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్

రేగోడ్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని లోయపల్లి లో సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి అని డిమాండ్ చేస్తూ అదే విదంగా వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి దృశ్యం చేసిన విగ్రహాలను యధావిధిగా ప్రతిష్టాపన చేయాలి లేనిపక్షంలో తండా నుండి రాష్ట్ర స్థాయి వరకు భారీ ఎత్తున రాస్తారోకోలు చేస్తాము గిరిజనుల పైన జరుగుతున్న అరాచకాలు దాడులు గిరిజనులలో ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూఈ కార్యక్రమంలో మాజీ పిఎసి డైరెక్టర్ టిక్యా నాయక్, రాజు నాయక్ ,రెఖ్య నాయక్ ,శ్రీను నాయక్ తదితరుల పాల్గొన్నారు.

లింగారెడ్డి గూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మార్చ్ 3, ఫరూక్నగర్ (ప్రజా జ్యోతి)ప్రతినిధి : ఈరోజు ఫరూఖ్ నగర్ మండలంలోని లింగారెడ్డి గూడా గ్రామంలో 18.0 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. సి.ఆర్.ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన 10.0 లక్షలు, డిఎంఎఫ్‌టి నిధులు ద్వారా మంజూరైన 8.0 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సుజాత లక్ష్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్ గౌడ్, నియోజకవర్గ లింగారెడ్డి గూడా అశోక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంగంపల్లి రమేష్ గౌడ్, దాదేమియా, బస్తాపురం అంజయ్య, ప్రతాప్ రెడ్డి, పకీర్ భాష, శ్రీధర్ గౌడ్, దేవయాదవ్, సురేష్ గౌడ్, గణేష్ యాదవ్, ధనల రాజు యాదవ్, రమేష్ యాదవ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎర్రోళ్ల రామకృష్ణ,ఎంసి రాజ్, మంగలి మల్లేష్, చాకలి కృష్ణ, కొనింటి సాయి, నాగేంద్ర, అఖిల్, చీపిరి శీను, చాకలి శీను, గోదా శివయ్య, వజీర్, అకీమ్, సిద్ధి రామయ్య, నర్సింలు,

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటా

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.... అదే విధంగా పలు శుభకార్యాలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది :కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు..మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు.. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి

శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బి సి బ్లాక్ లలో జోరు అందుకున్న అక్రమ నిర్మాణాలు ఉదాహరణకు ప్లాట్ నెంబర్ 432 సిబ్లాక్ ఇట్టి ప్లాటు నిర్మాణదారు డైనటువంటి బిల్డర్ జిహెచ్ఎంసి అధికారులను మభ్యపెట్టి రెండు అంతస్తులు నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఏడు అంతస్తుల నిర్మాణం చేసినాడు ఇలా ఎవరికీ వారు ఇష్ట రాజ్యంగా రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తుంటే పక్కనే ఉన్న ఫ్లాట్ యజమానుల పరిస్థితి ఏంది మరియు మౌలిక సదుపాయాల పరిస్థితి ఏంది అని మేము గతంలోనే తెలియపరిచినాము కానీ జిహెచ్ఎంసి అధికారులను మభ్యపెట్టి ఇంత భారీ నిర్మాణం చేపట్టినటువంటి నిర్మాణదారుని పైన మరియు ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోని అధికారుల పైన చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గారికి తెలియపరుస్తున్నాను ఇలాగే ఎవరికీ వారు రెండు అంతస్తులు అనుమతులు తీసుకొని ఏడు ఎనిమి అంతస్తులు నిర్మిస్తూ పోతుంటే వచ్చే రోజులలో మనుషులు నివసించడానికి చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది కావున వెంటనే ఇట్టి ప్లాట్ నంబర్ 432 శ్రీరామ్ నగర్ సి బ్లాక్ పైన చర్యలు తీసుకోగలరని తెలియపరుస్తున్నాను మరియు విజిలెన్స్ వారు నాక్ వారు ఎందుకు ఇలా నిర్మాణాల పైన చర్యలు తీసుకోవడం లేదు వారు కూడా ప్రజలకు తెలియపరిచే అవసరమెంతైనా ఉన్నది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

బాధితునికి సెల్ఫోన్‌ను అందజేసిన ఎస్సై

రాయికోడ్ మార్చి 3 (ప్రజాజ్యోతి) : రాయికోడ్ మండల శంషుద్దీన్ పూర్ గ్రామానికి చెందిన జగన్నాథ్ అనే యువకుడు ఇటీవల సెల్ఫోన్ పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి, బాధితునికి సోమవారం ఎస్ఐ నారాయణ సెల్ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరైనా సెల్ ఫోన్ దొంగలించిన, పోగొట్టుకున్న వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందజేసిన ఎస్ఐకి జగన్నాథ్ కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో శివకుమార్,తుకారం తదితరులు ఉన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి
- దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం
- కిష్టమ్మ గుడి తండాలో ఉన్న కృష్ణుడి అభివృద్ధికి కృషి
- పాంబండ ఆలయ అభివృద్ధి 80 కోట్లు త్వరలోనే మంజూరు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు టెంపుల్ టూరిజంపై ప్రణాళిక

పరిగి, మార్చి 03 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. నూతన కమిటీ చైర్మన్‌గా చైర్మన్ పార్థసారథి పంతులు, పాలకవర్గం సభ్యులుగా గోపాల్, సురేఖ రెడ్డి, ఆలూరి నర్సింలు, పాండ్య అర్చకుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఏర్పాటు చేయాలని ఆలోచన చేసిన మొట్టమొ దటి వ్యక్తి నేనే అని 2014 లోనే ఆలయ కమిటీ కోసం ఈవోను నియమించడం జరిగిందని ఆలయ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ఉంటే అది పారదర్శకంగా చేయకుండా అప్పటి ప్రభు త్వం తాత్కాలిక స్టే తీసుకురావడం జరిగిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను మార్చి 9,10,11 మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, హిందూ బంధుమిత్రులందరూ కూడా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధిలో భాగ్యస్వా ములు కావాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. పరిగి పట్టణంలోని కిష్టమ్మ గుడి తండాలో ఉన్న కృష్ణుడి అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని పాం బండ ఆలయ అభివృద్ధి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు 80 కోట్ల రూపాయలతో టెంపుల్ టూరిజం నిర్మించాలని ప్రణాళికను అందించడం జరిగిందని, తొందరలోనే మంజూరు కావడం జరుగుతుందని, అదేవిధంగా పూడూరు మండలంలోని దామగుండం 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివుడి ఆలయం ఉందని పరిగి నియోజకవర్గంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి వైఫ్ చైర్మన్ అయూబ్ జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్, మల్లేష్, పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, దండు అశోక్,చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు

- పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్

సంగారెడ్డి, మార్చ్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు మహాత్మా జ్యోతి బా పూలే ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, ఇంద్రేశం, పటాన్‌చెరు మండలం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమములో బాగంగా న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు.మహిళా సాదికరత సాధించడం కోసం ఈ మహిళా ధీనొత్సవ కార్యక్రమలు జరుపుతున్నామని , విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. మరియూ జడ్జి విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్‌ని పిల్లలకు అందించే తిండి, వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్, పటాన్చెరు సబ్ ఇన్స్పెక్టర్ కుర్నీద్, ప్రిన్సిపాల్ నాగ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు

కుత్బుల్లాపూర్ మార్చి 3(ప్రజా జ్యోతి : రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోనిలో ఆ జిల్లా కమిటీ చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ,జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల టీవీ రాజు,గోపాల్, నాయకులు ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుకున్నారు.... వదిలేశారు..

- లక్ష్మాపూర్‌లో అక్రమ మట్టి రవాణా
- నీకింత నాకింతా అన్నట్లుగా రెవెన్యూ సిబ్బంది

శామీర్ పేట్, మార్చి 03,(ప్రజాజ్యోతి) : మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలో మట్టి మాఫియా బరి తెగిస్తోంది. మండల వ్యాప్తంగా అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఎవరు ప్రశ్నించినా.. అడ్డుకున్నా అగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఆదివారం సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు, అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేయడంతో అక్రమంగా తరలుస్తున్న మట్టి లారీలను వదిలేశారు.అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీల యజమానులతో ఒప్పంధాలు చేసుకుంటున్నారని, అక్రమ మట్టి దందాలో నీకింత నాకింత అన్నట్లుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.మండలంలో ఇంత తతంగం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. అర్ధరాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది,కానీ అది దొంగిలించే వాడికి కోట్ల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో లారీలు, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి.

ఆర్ ఐ రంజిత్ కుమార్ వివరణ : మండలంలో అక్రమ మట్టి దందాపై ప్రశ్నించగా అర్ధరాత్రి సమయంలో మట్టి తరలిస్తున్నట్లు వచ్చిన వార్తలు నిజమేనని, లక్ష్మాపూర్‌లో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు, సమాచారం అందిన వెంటనే తమ రెవెన్యూ సిబ్బందిని పంపించగా మట్టి తవ్వకాల ప్రదేశం నుండీ లారీలు వెళ్ళిపోయినట్లు ఆర్ఐ వెల్లడించారు. పూర్తిగా విచారణ చేపట్టి పై అధికారులకు రిపోర్ట్ చేస్తానని తెలిపారు.

ప్రజావాణికి 37 ఫిర్యాదులు

సంగారెడ్డి, మార్చ్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జడ్పీసీఈఓ జానకి రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జడ్పీసీఈఓతో పాటు %ఈఖ% సివిల్ సప్లై రాజేశ్వర్, డీపీఓ సాయిబాబా, కలెక్టరేట్ ఏవో పరమేష్, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

దోమ మార్చి 03 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ చిన్నమల్లి హనుమయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మరణించారు.ఈ విషయం తెలుసుకొన్న గ్రామ పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి కొడుకులైన చిన్నమల్లి మొగులప్ప,వెంకటేష్ లకు ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు జె.గోపాల్ రెడ్డి,చిన్నమల్లి శ్రీను,చిన్నమల్లి మాజీ వార్డ్ మెంబర్ అంజిలప్ప,దోమ దస్తయ్య,మాజీ ఎంపిటీసి వెంకటయ్య,పోతిరెడ్డిపల్లి శ్రీను,గుడిసె ఆంజనేయులు, కురువ శ్రీను,పుట్టి పెంటయ్య,చిన్నమల్లి లక్ష్మయ్య,మాజీ నెంబర్ మాల శ్రీను,మంగలి రాములు,వెంకటయ్య,మాల రామయ్య,దోమ రాజు తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్‌లో ఘనంగా భద్రకాళి కలెక్షన్స్ ప్రారంభోత్సవం

అబ్దుల్లాపూర్మెట్ మార్చి03 (ప్రజా జ్యోతి) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ పాత రోడ్డులో ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ ప్రక్కన సోమవారం రోజు భద్రకాళి కలెక్షన్స్ షాపును ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భద్రకాళీ కలెక్షన్స్ నిర్వాహకులు ఎం.గోపీనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించి షాపును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాం తాల ప్రజలకు నాణ్యతతో కూడిన శారీస్, కలెక్షన్స్,డ్రెస్ మెటీరియల్స్,పలు డిజైన్లలో అందరి అభిరుచికి తగ్గట్లుగా అందుబాటు ధరల్లో అందించేందుకు ఎలాంటి లాభా పేక్ష లేకుండా కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలు అందిం చాలని లక్ష్యంతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

నీటిమట్టం పెంచేందుకే నీటి నిల్వ పనులు

- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- నీటి నిలువ పనులు, మొక్కల పెంపకం పరిశీలన

యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి): రానున్న వర్షాకాలంలో బోరు బావుల్లో నీటిమట్టం పెంచేందుకై నీటి నిలువ జలాశయా(గుంత)లు ఉపయుక్తంగా ఉండనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలో సోమవారం చింతుళ్ళలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా కొనసాగుతున్న నీటి నిలువ పనులతో పాటు తక్కల్లపల్లిలో నర్సరీలో మొక్కలను అధికారులతో కలిసి పరిశీలించారు. చుట్టూ ఉన్న వాగులు వంకల ద్వారా ప్రవహించే నీరంతా నిర్మిస్తున్న గుంతల్లో నిలువగా ఉంటుందని అన్నారు. నిల్వ ఉన్న నీటిమట్టంతో పరిసర ప్రాంతంలోని బోరు బావులు నీటిమట్టం పెరిగేందుకు ఉపయోగపడనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా గుంతల్లో నిల్వ ఉన్న నీటిని మూగజీవాలు దప్పిక తీర్చుకునేందుకు దోహదపడతాయన్నారు. నీటి నిలువ పనులను కొలతల ప్రకారం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నర్సరీలో వేసవి దృష్ట్యా ఏ ఒక్క మొక్క ఎండిపోవడానికి వీలులేదని నిత్యం మూడు పూటలా నీళ్లు పట్టాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీర్ శివ శంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పంటల్లో నాణ్యమైన ఉత్పాదనకై రైతులకు సూచనలు

- రైతుల పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి): వ్యవసాయంలో అధునాతన పనిముట్లను ఉపయోగించడం ద్వారా వంటల్లో నాణ్యమైన ఉత్పాదకతను పొందడంలో అవసరమైన మెలకువలు పాటించడంలో వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు చేశారు. జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె సురేష్, తెలంగాణా రైతు సంక్షేమ కమిషన్ వ్యవసాయ అధికారి శ్రీహరి వెంకట ప్రసాద్, డివిజన్ ఉద్యానవన అధికారిణి నవీన, ఎంఎఓ రవినాథ్ ఇతర అధికారులు సోమవారం మండల పరిధిలోని మొండిగ

వీణాధరి ఉన్నత పాఠశాలలో ఆశీర్వాద కార్యక్రమం

చొప్పదండి ,మార్చి 3 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో

పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ భాష్యం నవ్య కుమార్ విద్యార్థులను వేదమంత్రాలతో ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా, ఇష్టంగా చదువుకున్నప్పుడే విజయం బానిసవుతుందని అన్నారు. గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల భయాన్ని వీడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, దివ్య, సరిత, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య, మరియు పలువురు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి): రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఇండియన్ పబ్లిక్

పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శ్రీనిత్, తరుణ్, అభిరామ్, శ్రేయాన్, మైత్ర వరుణ్ లు కటా విభాగంలో గోల్డ్, సిల్వర్ , బ్రాంజ్ మెడల్స్ సాధించారు వీరిని పాఠశాల చైర్మన్ మాటేటీ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని, తమ స్వీయ రక్షణ,ఆత్మ రక్షణకు తోడ్పడుతుందని అన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా గుర్తించండి మహాప్రభో..

చొప్పదండి, మార్చి 3 (ప్రజా జ్యోతి): ఆయన పేరు గుంటి మల్లయ్య. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. సింగిల్ విండో డైరెక్టర్ గా ఒకసారి, రెండుసార్లు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ గా, ఒకసారి చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సేవలందించారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీకి సేవ చేశారు. అయినా తనను పార్టీ గుర్తించడం లేదని వాపోయారు. సోమవారం ఆయన "ప్రజా జ్యోతి"తో మాట్లాడుతూ రాజకీయాలలో డబ్బు ప్రాధాన్యత ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారి సర్పంచ్ గా పనిచేసిన వారే మాజీ ప్రధానులుగా ఫీల్ అవుతున్నారన్నారు. నేను ఇన్ని పదవులు నిర్వహించిన ఏనాడు అవినీతికి పాల్పడలేదని, డబ్బు సంపాదించుకోలేదని చెప్పారు. అయితే డబ్బు లేనిదే విలువలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. డబ్బు, ఆడంబరం, అట్టహాసం లేనందు వల్లే ఐదుసార్లు ఎమ్మెల్యే గెలిచిన గుమ్మడి నరసయ్య కు అవమానం జరిగిందన్నారు. ఐదు సార్లు గెలిచిన మాజీ ఎమ్మెల్యే కి ఈ పరిస్థితి ఉంటే సామాన్య రాజకీయ నాయకుని పరిస్థితి ఏంటన్నారు. ఖరీదైన కారు, మంది మార్బలంతో వెళితే నరసయ్యకు అపాయింట్మెంట్ లభించేదన్నారు. డబ్బు లేని వారు రాజకీయాల్లోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రజలకు మంచి చేద్దాం అనుకున్నా, ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో ముందుకు రాలేకపోతున్నానని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబు, సత్యనారాయణ గౌడ్ తదితరులతో కలిసి పని చేశానని వివరించారు. ఇప్పటికైనా తనను కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా గుర్తించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు.

కొండాపూర్‌లో హైనా దాడిలో లేగదూడ మృతి..

ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలన్న బాధిత రైతు రాజు యాదవ్

చిగురుమామిడి మార్చి 03(ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చీకుట్ల రాజు అనే రైతుకు చెందిన లేగ దూడపై హైనా దాడి చేయగా మృతి చెందినట్లు బాధిత రైతు

చీకుట్ల రాజు యాదవ్ తెలిపారు.రోజువారి లాగే తన వ్యవసాయ పొలం వద్ద లేగదుడను కట్టివేసి ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లేసరికి లేగ దూడను హైనా చంపిన ఆనవాళ్లను గుర్తించామని రైతు కుటుంబం బోరున విలపించారు.బాధిత రైతు రాజు వెంటనే ఫారెస్ట్ అధికారులతో పాటు,పశువైద్యాధికారి సాంబరావుకు సమాచారం అందజేసినట్లు చెప్పారు.రెండు సంవత్సరాల లేగ దూడ దాదాపు 25వేల రూపాయల విలువ ఉంటుందని బాధిత రైతు రాజును ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.రైతులు తమ పశువులను కంచె ఏర్పాటు చేసుకొని అందులో ఉంచాలని,పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారి శేఖర్ రైతులకు సూచిస్తున్నారు. ఈ ప్రాంతంలో హైనా దాడులు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ మార్చి 3 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులతో స్థానిక నాయకులతో కలిసి భూమి పూజలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అన్ని హంగులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ లో పేద ప్రజల సొంతింటి కళ నెరవురుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దానాయక్ దామోదర్ రావు,దుగ్యల సంతోష్ రావు, సతీష్ రావు,ఆనంద రావు, కాల్వల శ్రీనివాస్,బిరుదు కృష్ణ, అబ్బాయి గౌడ్,శేఖర్,మాతంగి లచ్చయ్య,సుల్తానాబాద్ మండలం యూత్

అధ్యక్షులు అజయ్, దాసరి రాజమల్లు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి,మల్లయ్య, శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్

సుల్తానాబాద్ మార్చి 3 (ప్రజా జ్యోతి) మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్

మహ్మద్ నియాజ్ అన్నారు .సోమవారం మున్సిపల్ పరిధిలో కార్యాలయ సిబ్బందితో కలిసి స్వయంగా ఇంటి పన్నులు నల్ల బిల్లులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తోపాటు ఇతర పన్నులు చెల్లించాలని ప్రజలు పన్నుల చెల్లింపుద్వారా మున్సిపల్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం వహించ కుండా 100% పన్నులు వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నుల బకాయిలు పేరుకు పోయాయని తద్వారా మౌలిక వసతుల కల్పనలు అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని ప్రజలు సహకరించి

పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పేరుకుపోయిన బకాయిలను వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలందరూ పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. కమిషనర్ తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు

మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి -03 : ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్

బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు . పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కియోలో కరాటే బ్లాక్ బెల్ట్ 7వ డాన్ డిప్లామా అందుకున్న డాక్టర్ బోల్లి ఐలయ్య

రాష్ట్రంలోని 30జిల్లాల నుండి పాల్గొన్న కేడిఎ కియో కార్యదర్శులు..

చిగురుమామిడి మార్చి 03(ప్రజా జ్యోతి) :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ డాక్టర్ బోల్లి ఐలయ్య ముదిరాజ్ కియోలో కరాటే బ్లాక్ బెల్ట్ 7వ డాన్ డిప్లమాను అందుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ కేడిఎ కియో తెలంగాణ 30జిల్లాల సెక్రటరీల సర్వసభ్య సమావేశం 3న సోమవారం హైదరాబాద్ లోని నాంపల్లి గాంధీభవన్లో టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు డాక్టర్ బొల్లి ఐలయ్య తెలిపారు.ఈ సమావేశంలో 30జిల్లాల నుండి ప్రధాన కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్గా ఓంకారనాథ్ యాదవ్ రావడం జరిగిందని,టీఎస్ కేడిఏ నేషనల్ క్యూ టోర్నమెంట్ నిర్వహణ విషయాలు,కరాటే క్రమశిక్షణ గురించి మాట్లాడటం జరిగినదన్నారు.ఇందుగాను తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా నుండి డాక్టర్ బోల్లి ఐలయ్య ముదిరాజ్ రికగ్నేషన్ కియో కరాటే బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ డిప్లమా తెలంగాణ రాష్ట్ర సీనియర్ గ్రాండ్ మాస్టర్ సిహాన్ రాపోల్ సుదర్శన్, మల్యాల రామస్వామికి స్టేట్ ట్రెజరర్,ఎల్బీ స్టేడియం కోచ్ గౌడ్ జహంగీర్ గాంధీభవన్లో ఘనంగా డాక్టర్ బోల్లి ఐలయ్య ముదిరాజ్ కి అఫీషియల్ బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ డిప్లమాను డాక్టర్ బోల్లి ఐలయ్య డిప్లమా అందుకున్నందుకు పలువురు జిల్లాలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణకు నేతకానీలకు ప్రత్యేక గ్రూప్ కేటాయించాలి

–కలెక్టరేట్ వద్ద శాంతియుత దీక్ష.

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),మార్చి 03: నేతకాని కులస్తులకు ఎస్సీ వర్గీకరణలో ప్రత్యేక గ్రూప్ కేటాయించాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలక్టరేట్ వద్ద సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగా శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం శాంతియుత ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కామెర ప్రకాష్ మాట్లాడుతూ నేతకాని

కార్పోరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని,.ఏజెన్సీ ప్రాంత నేతకానీలకు ఏజెన్సీ హక్కులు కల్పించాలని,ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ హక్కుల సాధనకు శాంతియుత పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.నేతకాని సమస్యల పరిష్కారానికి తమ సామాజికవర్గానికి చెందిన వారంతా కలిసికట్టుగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ప పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు గోలే లక్ష్మణ్,కుమ్మరి మల్లేష్,మాదాసు సుధాకర్,అక్కపెల్లి లక్ష్మయ్య,దూట లింగయ్య,అక్కపెల్లి చిన్న లక్ష్మయ్య,దుర్గం కొమురయ్య,అక్కపెల్లి ఓదెలు,అక్క పెల్లి శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి 3: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం (ఆనందోత్సవ్ – ఎ ఫెస్టివల్ ఆఫ్ జాయ్) ను ఆర్య వైశ్య భవన్ లో నిన్న రాత్రి ఎంతో ఉత్సాహంగా, అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ అక్షర గణిత అష్టావధాని పుల్లూరి ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు, పాఠశాల లక్ష్యాలు, పోషకుల ప్రోత్సాహం తదితర అంశాలను పాఠశాల వార్షిక నివేదిక రూపంలో చదివి వినిపించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రభాకర్ గారి మాట్లాడుతూ మానవ జీవితంలో గణితం అనేది చాలా ముఖ్యమైన భాగమని, అది మన జీవితంతో అనుసంధానించబడి ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో గణితం

యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలు ఏదైనా పదం లేదా వాక్యం చెప్పగానే అందులోని అక్షరాల సంఖ్యని కచ్చితమని చెప్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా గత 18 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తూ ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది, వారికి ఉజ్జ్వల భవిష్యత్ ని అందించడంలో మాకు సహాయ సహకారాలు అందిస్తున్న గౌరవ పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు వీరి సృజనాత్మకతకు అద్దం పట్టాయి. ప్రతి నృత్యం ఉత్సాహాన్ని నింపింది, ప్రతి పాట హృదయాలను హత్తుకుంది. నాటిక ద్వారా సామాజిక సందేశాన్ని అందించారు. క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధమైన వాతావరణాన్ని సృష్టించాయి. విద్యార్థుల ప్రతి అడుగులోనూ అద్భుతమైన శ్రమ, నైపుణ్యం కనిపించాయి. కార్యక్రమం చివర్లో ప్రిన్సిపాల్ విజయ్ గారు, విద్యార్థినీ విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ వేడుక విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో రజియుద్దీన్, లింగేశ్వర్, సృజన, స్రవంతి, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

నేడు వైభవంగా శంభుని గుడి జాతర

చొప్పదండి మార్చి 3 (ప్రజా జ్యోతి): శివ కేశవ ఆలయంలో నేడు వైభవంగా జాతర మహోత్సవం జరగనుంది. చొప్పదండి మండలంతో పాటు రామడుగు జూలపల్లి ధర్మారం మండల గ్రామాల ప్రజలు కూడా జాతరలో పాల్గొంటారు. జాతరకు వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

నాడు చొప్పధ్యాండి.. నేడు చొప్పదండి..

ఒకనాడు చొప్పద్యాండి గా ఉన్న పేరు కాలక్రమంగా చొప్పదండిగా మారింది. చొప్పదండిలో చాళుక్యుల కాలం నాటి శాసనాలు లభించాయి. మేలకుంట

సమీపంలో క్రీస్తు శకం 922లో చాళుక్య రాజుల్లో ఆహవ మల్ల దేవ బిరుదాంకితుడైన రెండవ తైలపుని కాలానికి చెందిన దుగ్గారాముడు అనే అధికారి కూతురైన ఆచబ్బే పేరిట శాసనాలు లభించాయి. ఇరువలేండిగా బిరుదున్న సత్యాశ్రమ కళ్యాణి చాళుక్య ప్రభువు కాలంలో దేవకబ్బే అనే ఆమె క్రీస్తు శకం 1009 లో ఒక శాసనమే ఈనాటి శివకేశవ ఆలయమని, ఈ శాసనం దేవకబ్బే రూపొందించిందని తెలుస్తోంది. శివ కేశవాలయం విశాలమైన ప్రాకారాల మధ్య పెద్ద శిలలతో నిర్మితమై తూర్పు వైపు ముఖం ఉంటుంది. గర్భగృహం అర్ధమండపం ఒకదానిని ఒకటి ఆనుకొని నిర్మాణాల గర్భగృహంపై మెట్లతో కూడుకొని పిరమిడ్ ఆకారంతో క్రమంగా పైకి సన్నగా ఉంటుంది. ప్రాకారము రాతిచే నిర్మించబడి మధ్యలో సొరంగ మార్గం ఉండుట ఆలయ ప్రత్యేకతగా చెప్పవచ్చు. దేవాలయానికి దక్షిణ దిశలో జనమేజయుని కాలం నాటి యజ్ఞ గుండం ఉంది. 11 గజములు పొడవు వెడల్పుతో చతురస్రాకారంగా ఉంటుంది దేవాలయ కోనేరుగా ప్రచారం పొందింది దక్షిణ దిశలో వీరభద్ర స్వామి ఆలయం మండపం కు ఎదురుగా సేద తీర్చుకుంటున్న నందీశ్వరుడు ఉంటాడు పూర్వీకుల కథనం ప్రకారం ఇక్కడ శివలింగం ఇసుకతో చేసిందని ఇక్కడి లింగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని భక్తుల విశ్వాసం. ఇదే విధంగా శివకేశవ ఆలయాలు రెండు ఎదురెదురుగా ఉండడం ఆలయ ప్రత్యేకత శివకేశవ ఆలయంలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాస శుద్ధ పంచమి రోజున శంభు స్వామి జాతర జరుగుతుంది. జాతరకు చుట్టుపక్కల మండలాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని వెళ్తారు.

విధేయతకు పట్టం కట్టాల్సిందే..

'పొదెం'కు యం యల్ సి ఇవ్వాలి.. అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్

భద్రాచలం టౌన్, మార్చ్ 3(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ కు విధేయుడైన పొదెం వీరయ్య కు యం యల్ సి ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ డిమాండ్ చేశారు.భద్రాచలం సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... పదేళ్ల బి ఆర్ యస్ పాలనలో,కష్టకాలంలో కాంగ్రెస్ కు ప్రాణం పోసి, తెలంగాణలో కాంగ్రెస్ పునర్జీవానికి నాంది పలికి, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచిన , అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటే ఎలా ఉండాలో...? చూపించిన రాజకీయ దురంధరులు, కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ, గిరిజన నేత భద్రాచలం మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య అని అన్నారు ,
అటువంటి విధేయత కలిగిన పొదెం కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని, తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో మనోధైర్యాన్ని కల్పించాలని అయన అన్నారు . 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని, పలుదపాలు ఎమ్మెల్యేగా చేసి, మచ్చలేని నేతగా, గిరిజన ప్రాంత

ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రగతికి 'పొదెం' చేసిన సేవలు మరువ లేనివన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వలవేసి, అనేకమందిని లాక్కొని పోయినా, పొదెంకు ఆ సమయంలో ఆఫర్ల మీద ఆఫర్లు ఇచ్చినా...? కోట్లాది రూపాయల నగదును తృణప్రాయంగా తోసిపుచ్చి రాజకీయ విలువలేంటో సమాజానికి చాటిన ఆదర్శ నేత 'పొదెం' అన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా, కార్యకర్తలను అంటిపెట్టుకొని, కాంగ్రెస్ తోనే నా జీవితం అంటూ ముందుకు సాగుతున్న...'పొదెం' లాంటి నికార్సైన కాంగ్రెస్ నేతను కాంగ్రెస్ అధిష్టానం తప్పకుండా గుర్తించాలని, ఎమ్మెల్సీ పదవితో గౌరవించాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, శీలం రామ్మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చితిరాల సుధీర్,అసంబ్లీ ప్రెసిడెంట్ యడారి. ప్రదీప్, వాసిరెడ్డి.సాంబ శివరావు, కే. వరుణ్,శ్యామ్ రాంప్రసాద్, కొత్తగూడెం టీ.పి.సి.సి మెంబెర్ జె బి.శ్రీ, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లడి నర్సింహారావు,ఓబీసీ జిల్లా అధ్యక్షులు జె. రాజశేఖర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీఖాన్, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ మహానిద్దిన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పౌల్, సుజాత నగర్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సేవ తత్పరులకు అవార్డులు

భద్రాచలం టౌన్, మార్చ్ 3(ప్రజాజ్యోతి):

భద్రాచలం పట్టణంలో సాంస్కృతిక సేవారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు,భద్రాద్రి సేవా తత్తురులకు మార్చి 9 వ తారీకు ఆదివారం కల్పవృక్ష నరసింహ స్వామి ఆశ్రమం నందు ఒంగోలు లిటిల్ చాంప్స్ అకాడమీ వారిచే ప్రముఖుల ద్వారా అవార్డు బహుకరణ ఉంటుందని అకాడమీ అధ్యక్షులు బుచ్చేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల కూచిపూడి నృత్యాలు, తెలుగు ఉపాధ్యాయురాలు ఆకివీడు సరోజ ప్రవచనం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాట్యం అభినయించిన ప్రతి ఒక్కరికి మెమెంటో, ప్రశంస పత్రం, ప్రముఖులకు జాతీయ సేవా పురస్కారాలు అందించనున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున గోళ్ళ భూపతిరావు. కల్పవృక్ష నరసింహ ఆశ్రమ ఉపాసకులు డాక్టర్ శ్రీమన్ శ్రీకృష్ణ చైతన్య కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

మిర్చి రైతాంగానికి మద్దతు ధర కల్పించాలి

రేపు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు

బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి, మానె రామకృష్ణ

భద్రాచలం, మార్చి 3(ప్రజాజ్యోతి):
మిర్చి రైతుకు క్వింటాకు రూ.30 వేలు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి, మానె రామకృష్ణ తెలిపారు. భద్రాచలంలో సోమవారం

ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి ఆధారిత రైతాంగం ఎక్కువగా ఉండి ఆరుగాలం కష్టపడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. క్వింటా మిర్చికి మద్దతు ధర కనీసం రూ.30 వేలు ఇవ్వాలని రైతాంగాన్ని ప్రభుత్వాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ శాఖల ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

-ముగ్గురిపై కేసులు నమోదు

ఇల్లందు, మార్చి 3, ప్రజాజ్యోతి:
అక్రమంగా తరలిస్తున్న మూడు ఆవులను పట్టుకొని ముగ్గురు పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఇల్లందు బై పాస్

రోడ్డులో ఓ ట్రాలిలో ఆవులను తరలిస్తున్నట్లు ఆదివారం రాత్రి సమాచారం రావడంతో ఎస్ఐను ఘటన స్థలానికి పంపినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆవులను తరలిస్తున్నట్లు తెలియడంతో పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఆవులను పాల్వంచ గోశాలకు పంపామని, ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యుత్తు ఉద్యోగులకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరిస్తాం

రాష్ట్ర ఆటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య

భద్రాచలం, మార్చి 3(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని రాష్ట్ర ఆటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలంలో సోమవారం పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆయనను తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల యూనియన్ (ఐఎన్ టీయుసీ అనుబంధం)నాయకులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వీరయ్యకు వివరించగా విద్యుత్తు శాఖ రాష్ట్ర కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులు నిబద్ధతో పని చేసి సంస్థకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భద్రాద్రి మహిళ నారి రత్న అవార్డు కి ఎంపిక

భద్రాచలం టౌన్, మార్చ్ 3(ప్రజాజ్యోతి):
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 2025 నారి రత్న అవార్డు కి భద్రాచల మహిళ,తెలుగు పండిట్, మోటివేషనల్ స్పీకర్, సైకాలజీ కౌన్సిలర్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం జిల్లాకమిటీ మెంబర్ అయిన ఎర్రంశెట్టి పూర్ణిమకు ఎంపిక ఐయ్యారు .మార్చ్ 9వ తేదీన విజయవాడలో శ్రీ శ్రీ కళావేదిక నిర్వహిస్తున్న ఆమెకు వందనం కార్యక్రమంలో నారీ రత్న అవార్డుకు ఎంపికైన భద్రాచలవాసి ఎర్రంశెట్టి పూర్ణిమ భద్రాచల పరిసర ప్రాంతాలలోని గిరిజన పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల యందు ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రైనర్ గా విద్యార్థులకు లైఫ్ సెట్టింగ్, లైఫ్ గోల్, టైం మేనేజ్మెంట్ వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ఉచిత సెమినార్లు నిర్వహిస్తున్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నందు జిల్లా కమిటీ మెంబర్ గా మహిళా ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ, మహిళాచట్టాలు, మహిళాసాధికారతలపై మహిళలకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. కుటుంబ నిర్వహణ బాధ్యతల్లో భాగంగా పూర్ణిమ బ్యూటీ పార్లర్,లేడీస్ కార్నర్ నిర్వహిస్తున్నారు.భద్రాచల పట్టణంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత నిర్వహించే సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ, సాహిత్యాభిలాషతో తనవంతు సాహితీసేవలను

అందిస్తున్నందుకుగానూ అభినందిస్తూ శ్రీశ్రీ కళావేదిక నిర్వహించే ఆమెకు వందనం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో నారీరత్న అవార్డుకు ఎంపిక చేసారు.ఈ అవార్డును స్వీకరించవలసినదిగాశ్రీ శ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిట్టే లలిత పూర్ణిమకు ఆహ్వానాన్ని పంపించారు.ఈ సందర్భంగా ఎర్రంశెట్టి పూర్ణిమను భద్రాచల పట్టణ ప్రముఖులు, సాహితీవేత్తలు అభినందించారు. ఈ విషయంపై ఆమె హర్షాన్ని వ్యక్తం చేస్తూ..వివిధ రంగాలలో విజయపథం వైపు దూసుకెళ్తున్న మహిళా మణులకు పట్టంకట్టే బృహత్తర కార్యక్రమంలో తనను ఎంపికచేసి నారీరత్నను అందిస్తున్నందుకు, జాతీయస్థాయిలో భద్రాచల పట్టణంలో సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్సహిస్తున్నందుకుగానూ..శ్రీ శ్రీ కళావేదిక సి.ఈ.ఓ. డా. కత్తిమండ ప్రతాప్ కు, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలితకు ఎర్రంశెట్టి పూర్ణిమ ధన్యవాదాలు తెలియజేసారు.

ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్లి

ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.
సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్ కు చెందిన సి.హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఈ ఎన్.ఎస్.పి. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కలెక్టరేట్ లో మార్చి 5 నుంచి ఉచితంగా భోజనం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జిల్లా కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయాన్ని మార్చి 5వ తారీఖు నుంచి కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం , వివిధ పనుల కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్ కు వస్తున్నారనే అంశం దృష్టిలో ఉంచుకొని పని దినాలలో వారికి కలెక్టరేట్ క్యాంటీన్ నందు మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కల్పించాలని నిర్ణయించామని అన్నారు. అన్నం, ఆకు కూర పప్పు, రోటి, పచ్చడి, 2 కూరలు, సాంబార్/రసం, పెరుగుతో మంచి భోజనం దివ్యాంగులకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నందు ఉన్న వివిధ కార్యాలయాలకు కూపన్లు పంపడం జరుగుతుందని, 40 శాతం వైకల్యం గల దివ్యాంగులకు వీటిని జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కొక్క భోజనానికి 80 రూపాయల చొప్పున క్యాంటీన్ కు చెల్లించడం జరుగుతుందని, ప్రతిరోజు జారీ చేసిన కూపన్, దివ్యాంగుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసుకుంటామని, నెలకు ఒకసారి క్యాంటీన్ నిర్వాహకులకు బిల్లుల చెల్లింపు చేస్తామని అన్నారు. కలెక్టరేట్ కు వివిధ పనులపై వచ్చే దివ్యాంగులకు చక్రాల కుర్చీ సదుపాయం కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు ఇద్దరు సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలియజేస్తూ కలెక్టరేట్ అన్ని విభాగాల ప్రవేశ మార్గాలలో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 5 నుండి దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం ప్రారంభమవుతుందని దివ్యాంగులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కరాటేలో బంగారు పతకాలు

బూర్గంపహాడ్,మార్చి 03(ప్రజా జ్యోతి):
ములుగు జిల్లా మేడారంలో ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ లో సారపాకకు చెందిన 22 మంది విద్యార్థులు వివిధ కేటగిరీలో బంగారు పతకాలు

సాధించారు.ఈ పతకాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. మంత్రి సీతక్క,తెలంగాణ పోలీస్ కరాటే ట్రైనర్ పాయం సురేష్ కరాటే ప్రాముఖ్యత గూర్చి తెలుపుతూ విద్యార్థులకు ప్రశంసలు అందించారు. విద్యార్థులకు కోచ్ మాస్టర్ బి కిరణ్, కొత్తగూడెం ప్రెసిడెంట్ వారిని అభినందించారు.

సారపాకలో వాహన తనిఖీలు

బూర్గంపహాడ్,మార్చి 03, (ప్రజా జ్యోతి):
బూర్గంపహాడ్ మండలం పరిధిలోని సారపాకలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్, లైసెన్స్

లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫైన్లు వెంటనే చెల్లించాలని, చలాన్లు ఎక్కువ మొత్తంలో ఉన్నట్లయితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బత్తుల కుటుంబానికి మట్టా పరామర్శ

సత్తుపల్లి, మార్చి3, ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల కాంగ్రెస్ నాయకుడు భత్తుల

నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. సోమవారం ఆయన దశదినకర్మ కావడంతో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చి,సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

గోవిందరావుకు నివాళులర్పించిన బాలకృష్ణ

తల్లాడ, మార్చి 3 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన బయ్యవరపు శ్రీనివాసరావు తండ్రి గోవిందరావు ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సేవా సమితి బాధ్యతలు బోనాసి శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

కామారెడ్డి బస్టాండులో ఇంటర్, డిగ్రీ, పీజీ సర్టిఫికెట్స్ వర్జినల్ కామారెడ్డి బస్టాండ్ లో పోయినవి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3:
కామారెడ్డి కొత్త బస్టాండ్ లో సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు అసుభ వాసవి, (తండ్రి) గంగాధర్ తనకు సంబంధించిన ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, పీజీ సర్టిఫికెట్స్ వర్జినల్ కామారెడ్డి బస్టాండులో 03, 03, 2025 తేదీన పోవడం జరిగిందనీ కావున దయచేసి ఎవరికైనా దొరికినచో ఈ యొక్క నెంబర్కు 9493 143 757. లేదా 9550555326 సమాచారం ఇవ్వాలని కామారెడ్డి వాసులకు, ఇతర గ్రామాల ప్రజలకు మనవి చేస్తున్నట్లు అశుభ భవాని తెలిపారు.

పెద్ద ఎక్లరాలో వైభవంగా బీరప్ప పండుగ

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 03
మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామములో బీరప్పలయంలో సోమవారం

బీరప్ప పండుగను కురుమ సోదరులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి కుటుంబ సమేతంగా ఊరేగింపుగా నైవేద్యాలు తీసుకువచ్చి ఆలయంలో బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. బీరప్ప పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీరప్ప పండుగ వేడుకల్లో గ్రామ నికి చెందిన మద్నూర్ సోసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ బీరప్ప మందిరానికి లక్ష రూపాయలతో ఫెన్సింగ్ వేయించిన సోసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ ను మరియు మాజీ సోసైటీ చైర్మన్ పండిత్ రావ్ పటేల్ ను కురుమ సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పటేల్ మెరిగే వార్ పండరి కురుమ సోదరులు వున్నారు.

అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

మొదటిపేజీ తరువాయి..

'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది. ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం. ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌నూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

ఇంటర్ పరీక్షలకు గ్రేస్‌టైమ్

మొదటిపేజీ తరువాయి..

తొలిసారిగా హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీని సాయంతో ఎగ్జామ్ సెంటర్ ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 ఫ్లయింగ్ స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రశ్నా పత్రాలు, ఆన్సర్ షీట్లు జిల్లా కేంద్రాలకు చేరాయని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయం చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్న తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు 8.45 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరిన కృష్ణ ఆదిత్య.. ఒకటి, రెండు నిమిషాలు ఆలస్యమైన వారిని సైతం అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షలు ఈ నెల 5 నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ టైమ్. ఉదయం 8.45 వరకు లోనికి అనుమతిస్తాం. అయితే ఆ తరువాత కూడా అనుమతిస్తాం. 9 గంటలకు వచ్చినా 1,2 నిమిషాలు గ్రేస్ టైమ్ ఇస్తాం. విద్యార్థులు ముందే వస్తే ఓఎంఆర్ షీట్ ప్రశాంతంగా నింపుకోవచ్చు. హడావుడి ఉండదు. అందుకే ముందే పరీక్షా కేంద్రానికి రండని అన్నారు. మార్చి 5న ప్రారంభమయ్యే జూనియర్ ఇంటర్ పరీక్షలు ఈనెల 24న ముగుస్తాయి. అలాగే, సీనియర్ ఇంటర్ పరీక్షలు మార్చి 6 నుంచి మొదలై ఈనెల 25 వరకు జరుగుతాయి.

పేదల స్థలాల జోలికొస్తే సహించం - సీపీఐ (ఎం)

ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ కలెక్టరేట్ ముట్టడించిన సీపీఐ

రఘునాథపాలెం. ప్రజా జ్యోతి
మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీ

సమస్యలు పరిష్కరించాలని, 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇళ్లసలాల బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సిపిఎం శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుండి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు మరియు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల జోలికి వస్తే సహించబోమని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని ఈ కాలనీలో పేదల ఇళ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం రెవిన్యూ లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతి సమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

కరీంనగర్ బ్యూరో, మార్చి 03, (ప్రజాజ్యోతి)
ఈనెల 16న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా మహాసభను

జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సమ్మయ్య ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మంది భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్నారని,వీరందరికీ సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి పోరాటాలు చేసిందని ఆ పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు.డి.ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని,అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ పనుల్లో ఒక్క శాతం సెస్ వసూల్ చేసి నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని రూపొందించడం జరిగిందని సమ్మయ్య అన్నారు. 2009 లో ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, రాష్ట్రాల పునర్విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందని ఈ బోర్డు లో 18 లక్షల సభ్యత్వం నమోదు అయిందని, సెస్ ద్వారా బోర్డుకు 25 వందల కోట్ల రూపాయలు సమకూర్చబడుతాయని అన్నారు.ప్రస్తుతం ఉన్న చట్టాన్ని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో తీసుకురావాలని, గుర్తింపు కార్డుల రెన్యువల్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా, సాధారణ మరణాలకు 5 లక్షల రూపాయలు, పని వేళల్లో అంగవైకల్యం కలిగితే 6 లక్షల రూపాయలు, కార్మికుల కుటుంబాల పిల్లలకు పెళ్లిళ్ల కోసం 50 వేల రూపాయలు, ప్రసవాలకు 50 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు 57 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రాష్ట్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఒకే విధమైనటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాలను సమ్మయ్య డిమాండ్ చేశారు.బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల వల్ల ఇక్కడి కూలీలకు పని దొరకకుండా పోతుందని, ఇక్కడి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని బుచ్చన్న యాదవ్ సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు.
ఈనెల 16న కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.
ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గన్నవరం రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని బుచ్చన్న యాదవ్,సమ్మయ్య తెలిపారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ నాయకులు కన్నం సదానందం,అనిశెట్టి చంద్రయ్య,జంగం కొమురయ్య, పూదరి ఓదయ్య, ఎండి ఖాజాపాషా,గోదారి లక్ష్మణ్,గడ్డి ఐలయ్య,గుండవేని ప్రవీణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు. తెలంగాణ- రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

ఒప్పంద వివరాలు

ఈ ఒప్పందం ప్రకారం 1600 మెగావాట్ల (2%ఇ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.

ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

అయోధ్యపై ఉగ్రకుట్ర..

మొదటిపేజీ తరువాయి..

ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷-గర్గ÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మా?న్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టా÷-గర్గ÷ట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

మొదటిపేజీ తరువాయి..

చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు చేసే హాళ్లలో సీసీ కెమెరాలను, భారీ బందోబస్తు ఏర్పాటు చేశా రు. ఏపీలో.. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. గుంటూరులోని ఏసీ కాలేజీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఏలూరులోని సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఆంధ్రా యూనివర్శిటీ ఈఈఈ బిల్డింగ్ లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ స్టార్ట్ కానుంది. మూడు అంచెలుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుండగా ఫలితం తేలడానికి 10 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించాల్సిన వస్తే.. ఫలితం మరింత ఆలస్యం కావొచ్చు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే విజేత ఎవరో తేలితే.. సాయంత్రం 4 గంటలకే కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇతర ఎన్నికల ఓట్ల లెక్కింపుతో పోల్చితే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇందులో పోలైన ఓట్లలో చెల్లుబాటు అయిన ఓట్లనే పరిగణనలోకి తీసుకుంటారు. అలా ఆ ఓట్లలో సగానికంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థి ఈ మార్క్‌ను చేరుకోకపోతే ఎలిమినేషన్ ?ప్రక్రియను ప్రారంభిస్తారు. గెలుపు కోటాకు సరిపడినన్ని ఓట్లు ఎవరికైతే వస్తాయో అప్పటి వరకు మిగతా ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి ప్రాధాన్యత తర్వాత రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. అయితే పోటీ చేసిన అభ్యర్థుల్లో అందరికన్నా మొదటి ప్రాధాన్యత ఓట్లు తక్కువ